# పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

● అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ● మహిళా శిశు సంక్షేమ శాఖలో పోస్టుల భర్తీకి చర్యలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు31 ప్రభాతవార్త:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా మహిళా శిశు సంక్షేమ శాఖలో మహిళా శిశు సంక్షేమ అధికారులు (సి.డి.పి.ఓ), ఎక్స్టెన్షన్ ఆఫీసర్(సూపర్ వైజర్) గ్రేడ్1 పోస్టుల ఎంపికకు నిర్వహించే కంప్యూటర్ ఆధారిత పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయం ఆయన ఛాంబర్‌లో జనవరి 3,4 తేదీల్లో నిర్వహించే సిడి.పిఓ పరీక్ష, జనవరి 6,7 తేదీల్లో నిర్వహించే ఎక్స్టెన్షన్ ఆఫీసర్ పరీక్షల నిర్వహణపైపోలీస్, విద్యుత్, వైద్య ఆరోగ్యశాఖ, మున్సిపల్ కమిషనర్, తహశీల్దార్, చీఫ్ సూపరింటెండెంట్‌లతో సమావేశం నిర్వహించి తెలంగాణా పబ్లిక్ సర్వీస్ కమీషన్ జారీ చేసిన నిబంధనలపై అవగాహన కలిగించారు. సి.డి.పి.ఓ,ఎక్స్టెన్షన్ ఆఫీసర్ పోస్టులకు నిర్వహించనున్న.పరీక్షలు ఎటువంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా జాగ్రత్తగా పబ్లిక్ సర్వీస్ కమీషన్ జారీ చేసిన నిబంధనలననుసరించి నిర్వహించాలని అన్నారు. జిల్లాలో జనవరి 3,4 తేదీల్లో సి.డి.పి.ఓ పరీక్ష, జనవరి 6,7తేదీల్లో ఎక్స్టెన్షన్ ఆఫీసర్ పోస్టులకు పరీక్షలు నిర్వహించేందుకు మహబూబ్‌నగర్ మండలం ధర్మాపూర్‌లోని జయ ప్రకాష్ కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్‌లో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సి.డి.పి.ఓ పరీక్షకు జనవరి 3వ తేదీన 180 మంది, జనవరి 4వ తేదీన 180 మంది హాజరు కానున్నట్లు, ఎక్స్టెన్షన్ ఆఫీసర్ పోస్టుకు జనవరి 6న 184 మంది, జనవరి 7న 180 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. జనవరి 3,4 తేదీల్లో సి.డి.పి.ఓ పోస్టులకు పేపర్ 1 జనరల్ స్టడీస్ అండ్ జనరల్ అబిలిటీస్, ఉదయం 10 గంటలనుండి 12.30 వరకు, పేపర్ 2డిగ్రీ స్టైర్ సంబంధిత సబ్జెక్ట్‌లో ఇంగ్లీష్,తెలుగు భాషలలో మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు, జనవరి 6,7 తేదీల్లో ఎక్స్టెన్షన్ ఆఫీసర్ పోస్టులకు పెపర్ 1 జనరల్ స్టడీస్ అండ్ జనరల్ అబిలిటీస్, ఉదయం 10 గంటలనుండి 12.30 వరకు, పేపర్ 2 డిగ్రీ స్టైర్ సంబంధిత సబ్జెక్ట్ లో ఇంగ్లీష్,తెలుగు భాషలలో మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు.పరీక్ష కేంద్రంలో అభ్యర్థులకు ఫర్నిచర్,కంప్యూటర్ ల్యాబ్, త్రాగునీరు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.పరీక్షకు రెండు రోజుల ముందుగానే ఏర్పాట్లు పరిశీలించాలని అన్నారు. మహిళా అభ్యర్థులను చెకింగ్ చేయుటకు తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ అధికారి సకాలంలో పరీక్ష కేంద్రం కు చేరుకోవాలని అన్నారు. పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్‌లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లు తీసుకువెళ్లేందుకు అనుమతి లేదని తెలిపారు. పరీక్ష కేంద్రం బయట హాల్ టికెట్ నంబర్‌లు బోర్డు పై ప్రదర్శించాలని అన్నారు శాంతి,భద్రతలు నిర్వహణకు తగిన బందో బస్తు ఏర్పాట్లు,పరీక్ష కేంద్రం వద్ద మెటల్ డిటెక్టర్ ను ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖను ఆదేశించారు. పరీక్షలు జరిగే రోజు,ముందు రోజు పవర్ కట్ లు లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని టీ.ఎస్.సి.పి.డి.ఎస్.ఎల్ అధికారిని ఆదేశించారు. పరీక్ష కేంద్రం వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్,మందులు, అంబులెన్స్, ఓ.అర్.ఎస్. పాకెట్‌లు,ఆశా, ఏ.ఎన్.ఎం.లను ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. అభ్యర్థులకు పరీక్ష కేంద్రంకు చేరుకునేలా పరీక్షకు ముందు,పరీక్ష అనంతరం కావలసిన బస్‌లు ఏర్పాటు చేయాలని అర్.టి.సి. అధికారులను ఆదేశించారు పరీక్ష కేంద్రం పరీక్ష హాల్, బయట పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.163 బిఎన్ఎస్ఎస్ (144 సిఆర్‌పిసి) విధించి పరీక్ష కేంద్రం సమీపంలో జీరాక్స్ కేంద్రాలు మూసి వేయాలని మహబూబ్‌నగర్ రూరల్ తహాశీల్దార్‌ను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.కె.కృష్ణ,మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి,ఇతర అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్

మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట





# సరి కొత్త స్వాగతం

- చెడును వదిలేద్దాం.. మంచిని స్వాగతిద్దాం..
- కాలగర్భంలో మరో ఏడాది 2024
- 2025కు ఘనస్వాగతం.. అర్థరాత్రి దాకా హంగామా..
- పటాకులు కాల్చి.. కేకులు కట్ చేసి సంబరాలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** కళ్ళముందే కారణం కరిగిపోయింది. కాలం గిర్రున తిరిగింది. చూస్తుండగానే 2024 సంవత్సరం కూడా వెళ్లిపోయింది. క్షణాలు.. నిమిషాలు..గంటలు.. రోజులు ఇలా కళ్లముందే వెళ్లిపోయాయి.కాలగర్భంలో మరో ఏడాది కలిసిపోయింది. ఇంకా సాధించాల్సింది ఎంతో ఉంది. అందరి జీవితాల్లో 2024 చెరిగిపోని జ్ఞాపకంగా మిగిలి ఉంటుంది. కష్టనష్టాలు.. సుఖదుఃఖాలు.. ఆనందాలు..సంతోషాలు ఇలా అన్ని కలగలిసిన 2024కు వీడ్కోలు పలుకుదాం.కొత్త ఆశలతో 2025 సంవత్సరానికి స్వాగతం పలుకుదాం. అయితే కొత్తసంవత్సరం అంటే కేవలం నంబర్ మారుతుంది.. కానీఇంకేం మారదనే విషయాన్ని గుర్తించాలి. ఇన్నాళ్లు చేసిన తప్పొప్పులు.. తప్పటడుగులు సరిదిద్దుకుని కొత్త సంవత్సరంలో జీవితాన్ని చక్కదిద్దుకుంటారని ఆశిస్తూ.. కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలుపుదాం. ఈ ఏడాదిలో నీతో గడిపిన కాలం చెరిగిపోనిది. మన బంధం ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ ఆంగ్ల నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుదాం. నా ఆత్మీయ మిత్రుడితో స్నేహ బంధంలో ఒక ఏడాది గడిచిపోయింది. కొత్త ఏడాది స్వాగతం పలికింది. ఈ ఏడాది కూడా మన స్నేహం మరింత బలంగా ఉండాలని. మనమిద్దరం కలిసి ఎదగాలని ఆకాంక్షిస్తున్నా మిత్రమా. ఈ కొత్త సంవత్సరంలో మిమ్మల్ని మరింత ప్రేమగా..ఆనందంగా చూసుకుంటానని చెబుతూ ప్రియమైన నా కుటుంబసభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుదాం.2024 ఒక క్షణంలా గడిచిపోయింది. 2025 లోనూ మరింత మంచి జరగాలని, అందరూ సుఖసంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుందాం. మారుతుంది నంబర్ మాత్రమే. కాలంఅలాగే ఉంటుంది.. రోజు అలాగే తెల్లారుతుంది. కానీ మారాల్సిందల్లా మన జీవితం. ప్రతి ఒక్కరూ ఈ ఏడాదిలో అత్యున్నత శిఖరాలు పొందాలని ఆశిస్తూ.. 2025 కొత్త సంవత్సర శుభాకాంక్షలు. లక్ష్య సాధన 2025లో పూర్తి కావాలని..

–మిగతా4లో..

2025

# ప్రభుత్వానికి నివేదిస్తాం

● రాష్ట్ర ఎస్‌సి కులాల ఏకసభ్య విచారణ కమిషన్ చైర్మన్ డా. షమీమ్ అక్తర్
● షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణపై అధ్యయనం

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు31 ప్రభాతవార్త:** షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణపై స్వీకరించిన దరఖాస్తులన్నింటిని క్రోడీకరించి దానిపై నివేదికను రూపొందించి ప్రభుత్వానికి సమర్పిస్తామని రాష్ట్ర ఎస్‌సి కులాల ఏకసభ్య విచారణ కమిషన్ చైర్మన్ డాక్టర్ షమీమ్ అక్తర్ తెలిపారు. మంగళవారం మహబూబ్‌నగర్‌కు చేరుకున్న ఆయనకు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్‌లు అర్‌బి అతిథి గృహంలో పుష్ప గుచ్ఛం అందచేసిస్వాగతం పలికారు. అనంతరం షెడ్యూల్డ్ కులాల విచారణ కమిషన్ ఛైర్మన్ డా. షమీమ్ అక్తర్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణపై అధ్యయనం నిమిత్తం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎస్‌సి కులాలు, కుల సంఘాలు, వ్యక్తులతో బహిరంగ విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు షెడ్యూల్ కులాల సంఘాలు వ్యక్తులు షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ పై దరఖాస్తులను సమర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ బహిరంగ విచారణలో స్వీకరించిన దరఖాస్తులు, అభిప్రాయాలు, ఉద్యోగ,విద్య, రాజకీయ, ఆర్థిక రంగంలో ఎస్.సి.కులాలు ఏ విధంగా లబ్ధి పొందుతున్న అంశాలు, స్థితిగతులపై క్షుణ్ణంగా పరిశీలన, అధ్యయనం చేసి నివేదిక రూపొందించి ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. దరఖాస్తు సమర్పించే వారందరూ వ్యక్తిగతంగాగాని, సంఘాలుగాని ఎలాంటి ఆటంకం లేకుండా స్వేచ్ఛగా తమ వినతులు సమర్పించాలని కోరారు. కోర్టు జడ్జిమెంట్ పరిగణనలోకి తీసుకొని వీటన్నింటిపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేస్తామని, అన్నారు.ఇదివరకు హైద్రాబాద్ రంగారెడ్డి, సంగారెడ్డి,నల్గొండ, వరంగల్, కరీంనగర్ తదితర జిల్లాలలో బహిరంగ విచారణ నిర్వహించడం జరిగిందని, జిల్లాల సందర్శన సందర్భంగా దరఖాస్తు సమర్పించలేకపోయిన వారు హైదరాబాద్‌లో నేరుగా కమిషన్‌కు వారి అభిప్రాయాలను తెలియజేయవచ్చని అన్నారు. కాగా షెడ్యూల్ కులాల ఉప వర్గీకరణ పై నిర్వహించిన బహిరంగ విచారణలో 160 మంది వ్యక్తిగతంగా, కుల సంఘాల పరంగా దరఖాస్తులు సమర్పించారు.

–మిగతా4లో..



వినతులు స్వీకరిస్తున్న చైర్మన్

# మత్తు పదార్థాల నిషేధాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

● అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హుల్ హక్
● మత్తు పదార్థాలపై పకడ్బందీగా పోలీస్ జాగిలంతో ఆకస్మిక తనిఖీలు



**నారాయణపేట టౌన్, డిసెంబరు 31 ప్రభాత వార్త:** డిసెంబరు 31 సందర్భంగా జిల్లా కేంద్రంలో నార్కోటిక్స్ స్నైపర్ పోలీసు జాగిలంతో పలు ప్రదేశాలలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హుల్‌హక్ తెలిపారు. గంజాయి మత్తు పదార్థాల నిర్మూలన గురించి, అక్రమ రవాణా జరగకుండా జిల్లా కేంద్రంలో పకడ్బందీగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా పార్సెల్ సర్వీసెస్‌లో, కొరియర్ సెంటర్లలో, పాన్ షాప్‌లలో, బస్టాండ్‌లో,బార్స్,లాడ్జిలలో తనిఖీలునిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రజలు, ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు వినియోగిస్తున్న లేదా రవాణా చేసిన, సరఫరా చేసిన వెంటనే డయల్ 100కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని అదనపు ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో ఎఎస్సై ఆంజనేయులు, నార్కోటిక్స్ స్నైపర్ డాగ్‌విక్కి,డాగ్ హ్యాండ్లర్ పరమేష్ పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



విద్యార్థుల కోసం వండిన వంటలను పరిశీలిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబరు 31 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను నాగర్‌కర్నూల్ జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ కె.సీతారామారావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురుకుల పాఠశాలలో వంట గదిలో పరిశించారు. వండిన అన్నం, కూరలను చూశారు. నిల్వ గదిలో నిల్వ ఉన్న బియ్యం,ఇతర వంట సామాగ్రిని అదనపు కలెక్టర్ పరిశీలించారు. గురుకులాల్లో 40 శాతం డైట్ చార్జీలు పెంచినందున పౌష్టికహారంతో కూడిన నాణ్యమైన భోజనం అందిచాలని చెప్పారు. అనంతరం తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగారు విద్యార్థులు ప్రతిభను గుర్తించారు. విద్యార్థులు బాగా చదివి మంచి స్థాయికి ఎదుగాలని అన్నారు. ఆయన వెంట జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనివాస్ గురుకుల పాఠశాలల అధికారులు తదితరులు ఉన్నారు.

# రోడ్లను శుభ్రం చేస్తూ నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబరు 31 ప్రభాతవార్త:** సమ్మెలో భాగంగా 22వ రోజు మంగళవారం నాగర్ కర్నూల్ పాత కలెక్టరేట్ నుంచి పోలీస్ స్టేషన్, అంబేద్కర్ చౌరస్తా వరకు సమగ్ర శిక్ష ఉద్యోగులు శాంతియుత ర్యాలీ నిర్వహించారు.సమగ్ర శిక్ష ఉద్యోగులు రోడ్డు ఊడ్చి వినూత్న రీతిలో తమ నిరసన వ్యక్తం చేశారు. మహిళా ఉద్యోగులతో కలిసి పురుషులు కూడా చీపుర్లు పట్టి రోడ్లను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎస్ఏ జేఏసీ అధ్యక్ష, ప్రధాన, కార్యదర్శులు మురళి, ఉమాదేవి, లలితలు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని గత 22 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. రాష్ట్రస్థాయి ఉద్యోగులతో నిర్వహించిన చర్చలు విఫలమయ్యాయని,ఎలాంటి హామీ ఇవ్వలేదని, సమ్మె కొనసాగుతుందని,ప్రభుత్వం స్పందించకుంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. చాలీచాలని వేతనాలు, ఉద్యోగ భద్రత లేకపోయినా ఏళ్ల తరబడిగా విధులు నిర్వర్తిస్తున్నామని,ఎన్నికలకు ముందు అప్పటి పీసీసీ అధ్యక్షుడు, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని, వెంటనే న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సీఎం తమ ఉద్యోగాల క్రమబద్ధీకరణ విషయంలో ఇచ్చిన హామీనీ నిలబెట్టుకోవాలని నాగర్ కర్నూల్ ఉద్యోగులు డిమాండ్ చేశారు.

# జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

## - నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబరు 31 ప్రభాతవార్త:** నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలు అన్ని రంగాల్లో రాణించి సుఖసంతోషాలతో విలసిల్లాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకాంక్షించారు. కొత్త సంవత్సరం ప్రారంభానికి శుభాకాంక్షలు తెలుపుతూ ఆంగ్ల నూతన సంవత్సరం 2025లో ప్రజలు కొత్త ఆలోచనలు, సరికొత్త నిర్ణయాలు, ఆశలు, ఆశయాలతో ముందుకెళ్ళాలని కోరారు. మంగళవారం తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొత్త సంవత్సరం 2025 జిల్లా ప్రజలు అందరికి సంతోషం ఇవ్వాలని కొత్త సంవత్సరంలో ప్రజలందరి కలలు నెరవేరాలని, ప్రకృతిలో ఉన్న అందాన్ని సున్నితమైనభావాలను అందమైన మనస్సు నుహత్తుకొనేలా నూతన సంవత్సరంలో మాత్రమే కాకుండా ప్రతినిత్యం జీవితాంతం ఆస్వాదిస్తూ ఉండాలని కలెక్టర్ తెలిపారు. అలాగే గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మరింత ఉన్నతాశయాలను ఏర్పర్చుకొని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. అలాగే ప్రభుత్వం నిబంధనలు పాటిస్తూ కొత్త సంవత్సర వేడుకలను సంయమనంతో జరుపుకోవాల్సిందిగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# న్యాయవాదుల దీక్ష మంచిది కాదు

● సమాజానికి మంచి సాంకేతాలను తీసుకెళ్లవు: కాంగ్రెస్ నాయకులు
● ఎంపి డాక్టర్ మల్లు రవి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, మాజీ జడ్పి చైర్మన్ హామీతో న్యాయవాదుల దీక్ష విరమణ

**గద్వాల డిసెంబరు 31 ప్రభాతవార్త :** గత 14 రోజులుగా గద్వాల న్యాయవాదులు చేస్తున్న నిరసన దీక్షల తీవ్రతను గుర్తించినామని గౌరవ స్థానంలో ఉన్న న్యాయవాదుల దీక్ష మంచిది కాదని,ఇది సమాజానికి మంచి సాంకేతాలను తీసుకెళ్లదని నాగర్‌కర్నూల్ ఎంపి డాక్టర్ మల్లు రవి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, మాజీ జడ్పి చైర్మన్ సరిత తిరుపతయ్యల సూచన మేరకు న్యాయవాదులు మంగళవారం దీక్షను విరమించారు. పార్లమెంట్ సభ్యులు మల్లు రవితో కలిసి మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసాం అని జిల్లా న్యాయస్థానం జిల్లా కేంద్రంలోనే ఉండాలని న్యాయవాదులతో పాటు అన్ని వర్గాల వారు వెలిబుచ్చిన అభిప్రాయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లాం అని మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ తెలిపారు. ఇలా అందరు చేసిన విజ్ఞప్తిపై ముఖ్యమంత్రి వెంటనే స్పందిస్తూ తగు ఆదేశాలు జారీ చేశారని సంపత్ తెలిపారు. జిల్లా కలెక్టర్ తో కూర్చుని మెజార్టీ ప్రజల నిర్ణయాన్ని అమలు జరిగేలా చూసుకుందాం అన్నారు. న్యాయవాదులందరూ నూతన సంవత్సరములోకి అడుగుపెడుతున్న సందర్భంలో ఇది శుభవార్తగా భావించి, వెంటనే దీక్షను విరమించండని సంపత్ కోరడంతో న్యాయ వాదులు దీక్ష విరమించారు. కాంగ్రెస్ నాయకులు శంకర్,పట్టణ అధ్యక్షులు ఇసాక్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు తిరుమలేష్, మోహన్ రావు, అచ్చన్న గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కృష్ణగౌడ్, రామకృష్ణ, వెంకట్‌రాములు అందరు కలిసి నిమ్మ రసం ఇచ్చి దీక్షను విరామింపజెశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు రఘురామిరెడ్డి, ఉపాధ్యక్షులు ఖాజా మొయినుద్దీన్, న్యాయవాదులుసుధాకర్,వెంకట్ రామిరెడ్డి, సురేష్, ఇస్మాయిల్, రాజశేఖర్‌రెడ్డి, కృష్ణ మోహన్‌రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి,విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



దీక్షను విరమింపజెస్తున్న యువజన కాంగ్రెస్ నాయకులు



గద్వాల కోర్టును పీజేపీ క్యాంపులో నిర్మించాలని సిఎం రేవంత్ రెడ్డికి ఎంపీ డాక్టర్ మల్లు రవి,మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ వినతి

# మీ సేవలు స్ఫూర్తిదాయకం

● మహబూబ్‌నగర్ ఎస్పీ డి.జానకి
● పదవి విరమణ పొందిన ఉద్యోగులకు సన్మానం

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 31 ప్రభాతవార్త:** ఎన్నో త్యాగాలు, కష్టనష్టాలను అధిగమించి విజయవంతంగా విధులు నిర్వహించిన మీరు నేటి తరం పోలీసులకు స్ఫూర్తిదాయకం అవుతారని జిల్లా ఎస్పీ జానకి పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారులకు తెలిపారు. పోలీస్ విభాగంలో సుదీర్ఘకాలంగా విధులు నిర్వహించి మంగళవారం పదవీ విరమణ చేస్తున్న ఇన్స్పెక్టర్ డిఇఆర్‌బి రాములు, చెన్నారెడ్డి, హెచ్‌సి 1818 మహబూబ్‌నగర్ 1 టౌన్ పోలీస్ స్టేషన్ లను ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా పోలీస్ శాఖలో పని చేయడమే కాకుండా క్లిష్టసమయాల్లో విధులు నిర్వహించి శాంతియుతమైన వాతావరణం కల్పించడంలో మీరు చేసిన కృషి ప్రశంసనీయం అని కొనియాడారు. పోలీస్ శాఖలో సేవలందించి ప్రజల

–మిగతా4లో..



పదవీ విరమణ పొందిన ఉద్యోగులను సన్మానిస్తున్న ఎస్పీ జానకి

# వెలిగిన ఐమాక్స్ విద్యుత్ దీపాలు

మంచి మనసు చాటుకున్న ఓబీసీ జిల్లా చైర్మన్ తిరుపతి



ఐమాక్స్ విద్యుత్ దీపాలను ప్రారంభిస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి

**వార్త కథనానికి స్పందన**

**బాలానగర్, డిసెంబరు 31 ప్రభాతవార్త:** ఆదివారం వార్త పత్రికలో ప్రచురితమైన అంధకారంలో తహసిల్దార్ కార్యాలయం వార్తకు స్పందన ఓబీసీ జిల్లా చైర్మన్ తిరుపతి తన సొంత నిధులు దాదాపు ఒక లక్ష రూపాయల వ్యయంతో ప్రభుత్వ కార్యాలయ సముదాయం అంతా వెలుగులు నిండేలా ఐమాక్స్ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసి మంచి మనసును చాటుకున్నారు.జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే అందుబాటులో లేనందున ఓబీసీ జిల్లా చైర్మన్ తిరుపతి ఆధ్వర్యంలో తహసిల్దార్ శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా ఐమాక్స్ విద్యుత్ దీపాలు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా ప్రజలకు ఉపయోగపడే ఏదైనా కార్యక్రమం చేయాలనుకున్నానని, అందుకే ప్రభుత్వ కార్యాలయ సముదాయంలో ఐమాక్స్ విద్యుత్‌దీపాలు ఏర్పాటు చేయించాను అన్నారు.

–మిగతా4లో..

# అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు

- ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం.. ఇందిరమ్మ ఇండ్ల వివరాలు నమోదు చేయాలి
- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



వివరాలు అడిగి తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్

**దేవరకద్ర,డిసెంబరు 31 ప్రభాతవార్త :** కౌకుంట్ల మండలాలలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలించిన కలెక్టర్... దేవరకద్ర. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల వివరాల నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. దేవరకద్ర మండలంలోని అజిలాపురం, కౌకుంట్ల మండలంలోని అప్పంపల్లి గ్రామాలలో కలెక్టర్ మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల వివరాల నమోదు చేయాలన్నారు. ఇందిరమ్మ యాప్ లో ఏ విధంగాలబ్ధిదారుల వివరాలు నమోదు చేస్తున్నారని అధికారులు అడిగి తెలుసుకున్నారు. సర్వేలో ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వేగవంతం చేయాలని అధికారులను కలెక్టర్‌ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఆర్ ఐ శరత్ తదితరులు పాల్గొన్నారు.

**చిన్న చింతకుంటలో:** ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి తెలిపారు. మంగళవారం కౌకుంట్ల మండలం అప్పంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించారు. గ్రామంలో పాలిథిన్ కవర్లు కప్పిన ఇండ్లకు కాకుండా పాలిథిన్ కవర్లు వేసుకొని నివాసముండే నిరుపేదలకు ముందుగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని ఆమె తెలిపారు. గ్రామంలో ప్రజాపాలన దరఖాస్తులు చేసుకున్న ప్రతి ఇంటికి వెళ్లి అధికారులు ఇందిరమ్మ ఇండ్ల సర్వేను100శాతం పూర్తిచేశారన్నారు. గ్రామంలో ఎవరైనా ఇండ్లు లేని నిరుపేదలు ఉంటే మరల ప్రభుత్వము ప్రజాపాలన దరఖాస్తులకు అవకాశంకల్పిస్తుందని అప్పుడు దరఖాస్తు చేసుకోవాలనిఆమె సూచించారు. అంతకు ముందు గ్రామంలోపర్యటిస్తూ అధికారులనువివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ వెంట దేవరకద్ర తహసిల్దారు కృష్ణయ్య, సిసికుంటఎంపీఓఅనిల్‌కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇండ్ల నమోదును పరిశీలిస్తున్న కలెక్టర్

## మద్దూర్ ప్రెస్ క్లబ్ ప్రారంభించిన తహసీల్దార్

**మద్దూర్, డిసెంబరు 31 ప్రభాతవార్త:** మద్దూరు పట్టణ కేంద్రంలో మంగళవారం రోజు ప్రెస్‌క్లబ్‌ను తహశీల్దార్ మహేష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయాలని సూచించారు. ఎస్సై రామ్ లాల్ మాట్లాడుతూ మండల పరిధిలో ని వివిధ గ్రామాల్లో ప్రజల చట్ట విరుద్ధ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని అలాగే పోలీసులు, జర్నలిస్టులు కలిసికట్టుగా నిబద్ధతతో వ్యవహరిస్తే ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న నెరవేర్చవచ్చు అని అన్నారు. సీనియర్ జర్నలిస్టులు అంజయ్య మాట్లాడుతూ ప్రజల సమస్యలను స్పష్టంగా వ్రాత, ఎలక్ట్రానిక్ జర్నలిస్టులు అధికారులకు దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహారెడ్డి, ఎంపీఓ రామన్న, ఏఎంఏ నారాయణ, వివిధ పార్టీల నాయకులు, వివిధ పత్రిక ఎలక్ట్రానిక్ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.


ప్రెస్‌క్లబ్‌ను ప్రారంభించిన తహసీల్దార్

## మండల బిజెపి అధ్యక్షుడి నియామకానికి ప్రతిపాదనలు

**ఇటిక్యాల, డిసెంబరు 31 ప్రభాతవార్త :** ఎర్రవల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుని నియామకం కొరకు కార్యకర్తల సమక్షంలో మండల ఎలక్షన్ ఇంచార్జ్ శ్రీనివాస్‌రెడ్డి హాజరై కార్యకర్తల ద్వారా అభిప్రాయం సేకరించారు. అభిప్రాయ సేకరణలో మండల బిజెపి పార్టీ అధ్యక్షుని నియామకం కొరకు జగదీశ్ రెడ్డి.కే మల్లేష్, టి రాముడు ముగ్గురు పేర్లను పార్టీ అధిష్ఠాన దృష్టికి తీసుకు పోనున్నట్లు ఎలక్షన్ ఇంచార్జి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మండల పరిధి లోని కోదండపురం గ్రామంలో నూతన బిజెపి మండల పార్టీ అధ్యక్షులు నియామకం కొరకు కార్యకర్తల సమక్షంలో అభిప్రాయ సేకరణకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.జిల్లా బిజెపిపార్టీ ఉపాధ్యక్షులు కే.కే.రెడ్డి, మండల అధ్యక్షులు జగదీష్ రెడ్డి, నాయకులు రామకృష్ణ, పరుశరాం, నరేష్, జనార్దన్ రెడ్డి, శివరాం రెడ్డీ, క్రియశిలా సభ్యులు పోలింగ్ బూత్ అధ్యక్షులు విజయ్, నవీన్, రాజు, రాజు, మద్దిలేటి, వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు..


కార్యకర్తలతో సమావేశమైన ఎలక్షన్ ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి

## సరస్వతి టెక్నో పాఠశాలలో కొత్త సంవత్సర వేడుకలు

**ఇటిక్యాల, డిసెంబరు 31 ప్రభాతవార్త :** మండల పరిధిలోని సరస్వతి టెక్నో పాఠశాలలో మంగళవారం విద్యార్థులు కొత్త సంవత్సరం వేడుకను ఘనంగా జరుపుకున్నారు.. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ పిల్లలు చదువులోనే కాకుండా ఆటలు, కల్చరల్ యాక్టీవ్స్‌లో కూడా రాణించాలని తల్లి దండ్రులు వారి పిల్లలను ప్రోత్సహించాలని కోరారు. అదేవిధంగా జాతీయ స్థాయిలో క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు మెమెంటోలు సర్టిఫికెట్స్, మెడల్స్‌తో పాటు శాలువా కప్పి అభినందించారు. ఈసందర్భంగా డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు జాతీయస్థాయిలో మరియు రాష్ట్రస్థాయిలో క్రీడల్లో రాణించడం వలన వారికి స్పోర్ట్స్ కోటా కింద ఎంసెట్,నీట్‌వంటి పోటీపరీక్షల్లో సీట్లుసాధించే అవకాశాలు ఉన్నాయన్నారు. చైర్మన్ గోవర్ధన్ రెడ్డి,డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్ మధులిక రెడ్డి, ప్రిన్సిపల్ నందిని కేని, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



నూతన సంవత్సరం వేడుక జరుపుకున్న చిన్నారులు

## జోరుగా కొనసాగుతున్న టిడిపి సభ్యత్వం నమోదు

**నారాయణపేట టౌన్, డిసెంబరు 31 ప్రభాతవార్త :** నారాయణపేట నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో, గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఆ పార్టీ జిల్లా, మండల నాయకుల ఆధ్వ ర్యంలో ఘనంగా కొనసాగుతుంది. మంగళవారం నారాయణపేట పట్టణం లో టిడిపి పట్టణ అధ్యక్షులు గంటనోళ్ల గోపాల్ ఆధ్వర్యంలో బిసికాలనీ, అశోక్ నగర్ పత్తిబజార్, గాంధీనగర్‌ల లో టిడిపి సభ్యత్వ నమోను కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో టిడిపి సభ్యత్వానికి ప్రజలు ఆసక్తి కనపరు స్తున్నారు.టిడిపిపార్టీలో సభ్యత్వం పొందిన కార్యకర్తలకు ప్రమాద బీమా రూ.5లక్షలు ఉందన్నారు. నిరుపేద కార్యకర్తల కుటుంబంలోని పిల్లల చదువుకు ఆర్థికసహాయం పార్టీ నుండి అందజేస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మజర్ హుసేన్‌తో పాటు తదితరులు ఉన్నారు.


టిడిపి సభ్యత్వ నమోదు చేస్తున్న దృశ్యం

## పీఆర్టియూ 2025 క్యాలెండర్ ఆవిష్కరణ

**నారాయణపేట టౌన్, డిసెంబరు 31 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లా కేంద్రంలోని విద్యాధికారి కార్యాలయంలో డీఈవో గోవిందరాజు, నారాయణ పేట జిల్లా అధ్యక్షులు వై.జనార్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పి వెంకట్‌రెడ్డి, గౌరవ అధ్యక్షులు డి తిరుపతి సమక్షంలో పీఆర్టియూ టియస్ 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఉపాధ్యాయులంతా చక్కగా పనిచేసి రాబోయే ఎస్ఎస్‌సి ఫలితాలలో జిల్లాను రాష్ట్ర స్థాయిలో అగ్ర స్థానంలో నిలపాలని, అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ భాధ్యతగా మెలగాలని కోరారు. మరియు ఉపాధ్యాయుల సమస్యలు ఏవి ఉన్నా కూడా త్వరితగతిన పరిష్కారిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ విద్యాసాగర్, ఎంఈఓ లు బాలకిష్టప్ప, మనోరంజని, జీసిడిఓ పద్మనళిని, ఎస్ఓ లు రాజేంద్రకుమార్, నాగార్జున రెడ్డి, శ్రీనివాస్, యాదయ్య శెట్టి వివిధ మండ లాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, గౌరవ అధ్యక్షులు, ఎం. రఘువీర్, ఎం. జనార్దన్, బలరాం, శేఖర్, నర్సింహారెడ్డి, అజయ్, రమేష్ బాబు, నర్సింగ్ రావు జిల్లా కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.


పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

## పిజెపి క్యాంపులోనే కొత్త కోర్టును నిర్మించాలి

**ఇటిక్యాల డిసెంబరు 31 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలో గల పిజెపి క్యాంపు లోని స్థలంలోనే కొత్త కోర్టును నిర్మించాలని అందుకు జిల్లా కలెక్టర్ చొరవ తీసుకోవాలని సామాజిక ఉద్యమకారుడు డా. ప్రేమ్‌కుమార్ అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పిజెపి క్యాంపు కార్యాలయం ఆవరణలోనే కొత్తకోట ను ఏర్పాటు చేయాలని గత 14 రోజులుగా న్యాయవాదులు దీక్ష చేస్తుండగా ఆ దీక్షకు మంగళవారం సామాజిక ఉద్యమకారుడు డా. ప్రేమ్‌కుమార్ పాల్గొని సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు, కక్షిదారుల కోరిక మేరకు కోర్టు గద్వాల్ పట్టణంలోనే ఏర్పాటు చేస్తే ప్రజలకు సౌకర్య వంతంగా ఉంటుందని జిల్లా కేంద్రానికి దూరంగా పుటన్‌పల్లి శివారులో కోర్టు నిర్మిస్తే కక్షిదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని అందరికీ అందుబాటులో ఉండే విధంగా గద్వాల్ పట్టణం లోనే నూతన కోర్టు నిర్మించాలని. కోర్టుకు రావడానికి కూడా రవాణా సౌకర్యానికి బస్టాండ్, ఎమర్జెన్సీ కి ప్రభుత్వ హాస్పిటల్ దగ్గరలో ఉన్నాయని పీజేపీ క్యాంప్ లో నూతన కోర్టు భవన సముదాయాన్ని నిర్మించడం వలన ప్రజలకు అనుకూలంగా ఉంటుందని ప్రజలు, కక్షిదారుల అభిప్రాయం మేరకు నూతన కోర్టు భవన నిర్మాణం పీజేపి క్యాంప్ లోనే ఏర్పాటు చేసేలా జిల్లా కలెక్టర్ సహృదయంతో స్పందించి నిర్ణయం తీసుకోవాలని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.



# ఘనంగా ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**బాలానగర్, డిసెంబరు 31 ప్రభాతవార్త :** జడ్చర్ల శాసన సభ్యులు అనిరుధ్‌రెడ్డి జన్మదినం సందర్భంగా బాలానగర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటేశ్వరరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అశ్విని రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బందికి చీరలు పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులకు పండ్లు, బాలికల గురుకుల పాఠశాలలో వాలీబాల్ నెట్‌లను పంపిణీ చేశారు. అదేవిధంగా సీఎం కప్ వాలీబాల్ టోర్నమెంట్లో రన్నర్ టీంకి వాలీబాల్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని, భవిష్యత్తులో ఇంకా ఉన్నత పదవులు అధిష్టించి ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నర్సింలు, మైనారిటీ మండల అధ్యక్షులు రఫీక్, కుర్వ శ్రీనివాస్, రొయ్యల సతీష్, కళ్లెం యాదయ్య, మక్బూల్ , నరేష్, శివ, రాఘవేందర్, మల్లేష్,అరుణ తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు


గ్రామ పంచాయతీ కార్మికులకు చీరలు పంపిణీచేస్తున్న దృశ్యం


అనిరుధ్‌రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న దృశ్యం

బాలానగర్ మండలం పెద్దాయపల్లి చౌరస్తాలో జడ్చర్ల శాసనసభ్యులు ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి పలువురు నాయకులు ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీలో ఐదుగురికి చోటు

**మహబూబ్‌నగర్, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** ఇటీవల నల్లగొండలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) 6వరాష్ట్ర మహాసభలలో నూతన రాష్ట్రకమిటీ ఎన్నికయింది.నూతనరాష్ట్రకమిటీకి మహబూబ్‌నగర్‌జిల్లా నుండి ఐదుమందికి చోటు లభించింది.రాష్ట్రకార్యదర్శిగా కె రవికుమార్,రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్ వెంకటేష్ ,పి.ఉమాదేవి, ఎన్ కిష్టయ్య, ఆర్.నరసింహులులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహాసభలలో పెండింగ్లో ఉన్న 4 డి.ఏ లను విడుదల చేయాలని, పిఆర్సి రిపోర్ట్‌ను బహిర్గతపరచి నూతన వేతన సవరణను అమలు చేయాలని, 317 జీవో బాధితులకు తగిన న్యాయం చేయాలని, సమగ్ర శిక్ష ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేసి వారు చేస్తున్న సమ్మెను విరమింప చేయాలని, జూనియర్ కాలేజీలలో ఉపాధ్యాయులకు 40 శాతం ప్రమోషన్లను పునరుద్ధరింపజేసి ప్రమోషన్లు కల్పించాలని, ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల అన్ని రకాల బకాయిలను చెల్లింపులు చేయాలని తదితర తీర్మానాలను చేసి, కార్యాచరణను రూపొందించడం జరిగింది. రాష్ట్ర కమిటీ లో మహబూబ్నగర్ జిల్లా నుండి ఐదు మందికి చోటు కల్పించడం పట్ల తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు కే.రవికుమార్, ప్రధాన కార్యదర్శి ఎన్ వెంకటేష్ మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేస్తూ, రాష్ట్ర కమిటీ తమపై ఉంచిన బాధ్యతలను నెరవేరుస్తూ, ప్రభుత్వ విద్యారంగా అభివృద్ధికి, పాఠశాలల పరిరక్షణకు,ఉపాధ్యాయుల సంక్షేమానికి తగిన కృషి చేస్తామని తెలిపారు.

## పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సహాయం అవసరం

### ప్రధానోపాధ్యాయులు పలుస శంకర్ గౌడ్

**పెబ్బేరు డిసెంబరు 31 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలం యాపర్ల గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి విద్యార్థులకు ప్రైవేట్ క్లాసులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఉదయం విద్యార్థులకు మూడు నెలలు నుండీ టిఫిన్ సేవలు అందించినా అనూష రత్నకుమార్ గౌడ్ ను సన్మా నించిన స్కూల్ బృందం మంగళవారం రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాపార్ల విద్యార్థులు గత మూడు నెలలు నుండీ 10వ తరగతి ఉదయం ప్రత్యేక తరగతులకు హాజరు అవుతున్నారు. మూడు నెలల నుండీ 10వ తరగతి విద్యార్థులకు టిఫిన్ సేవలు అందించినందుకు అనూష రత్నకుమార్ గౌడ్ ని ప్రధానోపాధ్యాయుడు పలుస శంకర్ గౌడ్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతున్నారు. పాఠశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థులు సహకారం అందించడం ఈ పాఠశాల పట్ల వారి అభిమానానికి దన్యవాదాలు అన్నారు.జనవరి నెల నుండీ టిఫిన్ సేవలు అందిస్తానని మాజీ ఎంపీటీసీ రవికుమార్ ముందుకు రావటం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మొహినొద్దీన్, ఈశ్వర్ రెడ్డి బాలమ్మ, శ్రీధర్, ఇందిరమ్మ ఆంజనేయులు,శివాని,గ్రామపెద్దలు,బాబురెడ్డి పాల్గొనారు.



పాఠశాలకు సహకరించిన దాతలకు సన్మానిస్తున్న ఉపాధ్యాయ బృందం

## విద్యుత్తు రంగాన్ని కాపాడుకుందాం

**కొత్తకోట డిసెంబరు 31 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలలో స్మార్ట్ మీటర్లను నెలకొల్పడం ద్వారా విద్యుత్తు రంగాన్ని దొడ్డిదారిన ప్రైవేటీకరించే ప్రయత్నాలు చేస్తుందని విద్యుత్ రంగాన్ని కాపాడుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ డిమాండ్ చేశారు. మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు కొత్తకోట చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా నిక్సన్ మాట్లాడుతూ విద్యుత్ కార్మికులకు ఇంజనీర్లకు ఐక్య పోరాటానికి అండగా నిలబడదాం సంఘీభావం పాటించడం జరిగిందని అన్నారు. స్మార్ట్ మీటర్లు అమలు సహా అన్ని కాంట్రాక్టలు దక్కించుకొని అధిక ధరలకు విద్యుత్ అమ్మ చూపుతున్న ఆదానిపై లంచాలు ఇచ్చి మరి కాంట్రాక్టర్ దక్కించుకోవడానికి ఆరోపణలు వెలుగులోకి వచ్చాయని చెప్పారు.విద్యుత్తురంగాన్ని ప్రైవేటుకించడానికి మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు కార్మికులు విరోచిత పోరాటాలు చేయాలని చెప్పారు.2000సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో జరిగిన విద్యుత్ పోరాటం రామకృష్ణ తదితరులు బలిదానంతో 24 సంవత్సరాలుగా విద్యుత్ రంగం జోలికి రావడానికి వెనుకడుగు వేస్తున్నారని తెలిపారు. కేంద్రంలోని బిజెపి నాయకత్వంలోని ప్రభుత్వమే రాష్ట్రాలను ఒత్తిడి చేస్తున్నది ఆయన చెప్పారు. కొత్తకోట మాజీ సర్పంచ్ బీసం చెన్నకేశవరెడ్డి, చర్లపల్లి మాజీ సర్పంచ్ శ్యామ్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ ఆధార్ కన్స్ట్రక్షన్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కే వెంకటయ్య, హమాలీ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు నెల్లూరు కురుమన్న, ఎం కురుమన్న, యాదయ్య, బాలస్వామి, తిరుమల రాములు, నరసింహులు, వెంకటన్న, వలసవి రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.



కొత్తకోటలో నిరసన తెలుపుతున్న నాయకులు

## యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండ కట్టుదిట్టమైన చర్యలు

**గద్వాల,డిసెంబరు31 ప్రభాతవార్త:** యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ ఆదేశించారు. మంగళవారం ఐ.డి.ఓ.సి కాన్ఫరెన్స్ హాల్ నందు నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల నియంత్రణ, వాటి దుష్ప్రభావాలపై జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలనకై అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోనూ కమిటీలు ఏర్పాటు చేసి మాదక ద్రవ్యాల వైపు విద్యార్థులు ఆకర్షితులు కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యా సంస్థల్లో విద్యార్థుల అలవాట్లను పరిశీలించాలని,మాదక ద్రవ్యాల వాడకం వల్ల వచ్చే నష్టాలను వివరించాలని ఆదేశించారు. పాఠశాలలో పేరెంట్, టీచర్ మీటింగ్‌లో డ్రగ్స్ నిర్మూలన గురించి చర్చించాలని సూచించారు. మారుమూల గ్రామాలు,బార్డర్ గ్రామాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, గంజాయి మొక్కలు కనిపిస్తే పోలీసు,ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. గంజాయి సాగు జరగకుండా వ్యవసాయ అధికారులు తనిఖీ చేయాలన్నారు.మాదక ద్రవ్యాలు,గంజాయి రవాణా కాకుండా చెక్‌పోస్టుల వద్ద పకడ్బంది నిఘా ఏర్పాటు చేయాలన్నారు. నేటి యువతపై తల్లిదండ్రులు నిరంతర పర్యవేక్షణ ఉంచాలని,తప్పుడు దారులలో వెళ్లకుండా జాగ్రత్త వహించాలని పేర్కొన్నారు. యువత ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసే మాదకద్రవ్యాల వినియోగాన్ని జిల్లాలో పూర్తిగా అణచివేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములని సూచించారు. ఈ సమావేశంలో ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు, డిడబ్లుఓ సునంద, ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి గణపతి రెడ్డి,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


అధికారులతో సమీక్ష చేస్తున్న అదనపు కలెక్టర్


## డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలి

**నారాయణపేట టౌన్, డిసెంబరు 31 ప్రభాతవార్త :** డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని ఎంటిఓ ఎఎస్సై శివకుమార్ అన్నారు. మంగళవారం ఉదయం నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఎంపిఓ ఆర్ ఎస్సై శివ శంకర్ ఆధ్వర్యంలో జిల్లాలోని పోలీస్ మోటార్ వాహన డ్రైవర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లా పోలీస్ స్టేషన్లలో పెట్రోల్ కార్ విధులు నిర్వర్తించే వాహన డ్రైవర్లు పెట్రోలింగ్ వాహనాన్ని నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఉండాలని రాత్రి పెట్రోలింగ్ చేసే సమయంలో తమకు కేటాయించిన పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్విరామంగా పెట్రోలింగ్ నిర్వహిస్తూ నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని, ముందస్తు నేరాలు జరగకుండా చూడాలని సైరన్ వేసుకుంటూ పెట్రోలింగ్ నిర్వహించాలని తెలిపారు. వాహనాలకు ఏదైనా సమస్య వస్తే వెంటనే మా దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, వాహనాల మెకానిజంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వర్తించే సమయంలో అప్రమత్తంగా ఉండి తమకు కేటాయించిన వాహనాన్ని ప్రతిరోజు శుభ్రపరుస్తూ కండిషన్ లో ఉంచుకోవాలని సమయానికి ఆయిల్ సర్వీసింగ్ చేయించుకోవాలని సూచించారు. ఎమర్జెన్సీ సమయంలో పై అధికారులకు వాహనాన్ని అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. వాహనాన్ని నడిపించే సమయంలో ప్రతి ఒక్కరూ నీట్ టర్నవుట్ యూనిఫామ్ కలిగి ఉండాలని, డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండి సైన్ బోర్డ్స్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మత్తుపదార్థాలు సేవించి వాహనాన్ని నడపరాదని హెచ్చరించారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఉన్న మోటార్ వాహనాల మెకానిజంపై డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పోలీసు మోటార్ వాహన డ్రైవర్లు, పోలీస్ కంట్రోల్ రూమ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.


అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## సైక్లింగ్‌లో జిల్లా క్రీడాకారుల ప్రతిభ

**మక్తల్, డిసెంబరు 31 ప్రభాతవార్త :** ఇటీవల రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడలో జరిగిన సీఎం కప్ సైక్లింగ్ పోటీలలో బాలికల విభాగంలో ఆర్డినరీ సైక్లింగ్ 10 కి.మీ రేసులో నారాయణపేట జిల్లాకు చెందిన క్రీడాకారులు చక్కని ప్రతిభ కనబరిచారు. ఈ పోటీలలో చందన ప్రథమ స్థానం, శ్రావణి ద్వితీయ స్థానం, మల్లీశ్వరి తృతీయ స్థానం, నందిని నాలుగో స్థానం సాధించారు. అలాగే బాలుర ఆర్డినరీ సైక్లింగ్ రేస్ విభాగంలో దర్శన్ రెండో స్థానం, పరశురాములు మూడో స్థానం, రోహిత్ నాలుగో స్థానం, వెంకటేష్ 5వ స్థానం పొందినట్లు సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం తెలిపారు. ఈ మేరకు మంగళవారం విద్యార్థులను నారాయణపేట జిల్లా క్రీడల అధికారి వెంకటేష్ శెట్టి శాలువాలతో సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పీడీలు విష్ణువర్ధన్, నరేష్, ఈశ్వర్, శ్రీలత పాల్గొన్నారు.


సైక్లింగ్‌లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు

## మూసాపేట్ మండల నూతన ఎస్సైగా వేణు

**మూసాపేట్, డిసెంబరు 31 ప్రభాతవార్త:** మూసాపేట పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ బదిలీపై మహబూబ్‌నగర్ సిసిఎస్ కు వెళ్లగా అతని స్థానంలో వనపర్తి సిసిఎస్ నుండి బదిలీపై మంగళవారం మూసాపేట్ నూతన ఎస్సైగా వేణు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై వేణు మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ కృషి చేస్తానని తెలిపారు.



### మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన

## యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు



**గద్వాల, డిసెంబరు 31 ప్రభాతవార్త :** గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం నీలిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటన్న తండ్రి స్వర్గీయ నల్లన్న మృతి చెందిన విషయం తెలుసుకున్న జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి సరితమ్మ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పెద్దపల్లి, అల్వాల రాజశేఖర్ రెడ్డి,పెదొడ్డి రామకృష్ణ,గుడ్డెందొడ్డి నర్సింహులు,ధరూర్ రవి,పాల్వాయి అయ్యప్ప,ఉల్వా నర్సింహులు తదితరులు మృతదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధంజలి ఘటించారు.

## క్యాబినెట్ భేటీలో
## రైతు రుణమాఫీ ప్రకటన చేయాలి

**కృష్ణ, డిసెంబరు 31 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ భేటీ ఈనెల 3వ తేదీన జరిగే సమావేశంలో రెండు లక్షల పైన ఉన్న రైతులకు రుణమాఫీ చేస్తామని ప్రకటన చేసి, ఎప్పుడు రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేస్తారో తెలుపాలని, కృష్ణ మండల బీజేపీ అధ్యక్షుడు బి. శ్రీనివాసులు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. రుణమాఫీ 100 శాతం పూర్తి అయ్యింది అని ముఖ్యమంత్రి చెప్పడం వలన కేసీఆర్ మాదిరిగానే వీరు కూడా రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేస్తారా అనే అనుమానాలు రైతులు వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రుణమాఫీకి మూలకారకుడు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్. ఆయన ఆత్మకు శాంతి కలగాలంటే రెండు లక్షల పైన ఉన్న రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని కోరారు.



## దేశాయ్ ప్రకాష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే


జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న మక్తల్ ఎమ్మెల్యే

**అమరచింత డిసెంబరు 31 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర మాజీ అడ్వకేట్ జనరల్ అమరచింత పట్టణానికి చెందిన దేశాయ్ ప్రకాష్ రెడ్డి జన్మదినం సందర్భంగా మంగళవారం మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి, పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి కేశం నాగరాజుగౌడ్, కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా కార్యదర్శి, అయూబ్ ఖాన్ దేశాయి ప్రకాష్ రెడ్డి నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, అమరచింత పట్టణంలో కోటి వ్యయంతో పాఠశాల ప్రభుత్వ ఆసుపత్రి మరుగుదొడ్లు మంచినీటి సౌకర్యం అమరచింత పట్టణంలో నిర్మించడం గొప్ప పరిణామం అని ఆయన అన్నారు. ఆయన సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు.

## కార్మికులకు సిఐటియు సంఘీభావం

**జడ్చర్ల, డిసెంబరు 31 ప్రభాతవార్త:** సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో ఎలక్ట్రిసిటీ డీఈ ఆఫీసులో కరపత్రాలు పంపిణీ చేశారు. కార్మికులతో కలిసి పోరాడుతున్న ఎలక్ట్రిసిటీ కార్మికులకు మద్దతుగా నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్, సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి. సత్తయ్య మాట్లాడుతూ కేంద్రంలో మూడో సారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం మోడీ నాయకత్వంలో గతంలో కన్నా మరింత దూకుడుగా ప్రజా వ్యతిరేక వినాశకర విధానాలను అవలంబిస్తున్నదని, విద్యుత్తు రంగంపై బిజెపి ప్రభుత్వం చేస్తున్నదన్నారు. ఈ కాలంలోనే చండీగఢ్, ఉత్తరప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో డిస్కములను ప్రైవేటీకరించే ప్రయత్నాలు మొదలయ్యాయన్నారు. చండీగఢ్, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో విద్యుత్తు ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటానికి సంపూర్ణ మద్దతు సంఘీభావం తెలిపారు. విద్యుత్తు ప్రవేటికరన చేయరాదని, ప్రభుత్వ రంగంలోనే విద్యుత్తు ఉండాలని, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని, విద్యుత్ జేఏసీ వర్ధిల్లాలని, విద్యుత్ కార్మికుల పోరాటం విజయవంతం కావాలని, ఈ సందర్భంగా నినదించారు. ఈ కార్యక్రమానికి సంఘీభావంగా వ్యవసాయ కార్మికసంఘం జిల్లాఅధ్యక్షులు పిజగన్ పాల్గొని మద్దతు తెలిపారు. ఇందులో శ్రీనివాసులు, శంకర్, జాంగిర్ మహబత్ భాష, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.


కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

## రాష్ట్ర ఎస్సీ వర్గీకరణ విచారణ కమిషన్‌కు వినతి పత్రం అందజేత

**మక్తల్ టౌన్, డిసెంబరు 31 ప్రభాతవార్త:** సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణను ఆయా రాష్ట్రాలు చేసుకోవచ్చని సూచన తీర్పు మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను చేయుటకై ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల విచారణ కమిషన్‌కు అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ ఆధ్వర్యంలో అధ్యక్షులు పృథ్వీరాజ్ తెలంగాణ హైకోర్టు మాజీ న్యాయమూర్తి షమీమ్ అక్తర్‌కు వినతి పత్రం అందజేస్తూ ఎస్సీ వర్గంలోని 59 ఉపకులాలకు వారి జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ ఫలాలను అందించాల్సిన బాధ్యత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని తద్వారా ఇప్పటికీ ఎస్సీ వర్గంలో విద్య, సామాజిక రంగాలలో వెనుకబడి ఉన్న సంచర జాతులు అభివృద్ధి చెందుతారని ఇదే డా. బి. ఆర్. అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన రిజర్వేషన్ల ప్రధాన ఉద్దేశమని దీనిద్వారా అందరికీ సమన్యాయం జరుగుతుందనీ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ వినతి పత్రం అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్ వినతి పత్రం సమర్పించారు.

## అమరచింతలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలి

**ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి, ఎండి కుతుబ్**

**అమరచింత డిసెంబరు 31 ప్రభాతవార్త :** అమరచింత మండల కేంద్రంలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి, ఎండి కుతుబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అమరచింత మండల కేంద్రంలో గ్రంథాలయం లేక విద్యార్థులు చదువుకున్న వ్యక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అమరచింతలో గతంలో గ్రంథాలయం ఉన్నప్పటికీ ప్రభుత్వ సహకారం లేకపోవడంతో మూతపడిందని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జడ్. పి. హెచ్. ఎస్ పాఠశాల ఆవరణలో ఉన్న గదిలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను కోరారు. అమరచింతలో గ్రంథాలయం నిర్వహిస్తున్నట్లు వేతనాలు ప్రభుత్వ పరంగా అందుతున్నాయని గ్రంథాలయం లేని పట్టణంలో ఎలా వేతనాలు చెల్లిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. పట్టణంలో గ్రంథాలయం ప్రభుత్వం ఏర్పాటు చేయకుంటే ఏఐవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనకు సిద్ధమవుతామని ఆయన హెచ్చరించారు. శేఖర్ రవి, మైబు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి, ఎండి కుతుబ్

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎస్.రాజేందర్ రెడ్డి

**నారాయణపేట టౌన్, డిసెంబరు 31 ప్రభాతవార్త :** జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలను బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, నారాయణపేట తొలి శాసనసభ్యులు ఎస్. రాజేందర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత సంవత్సరం ఎన్నో జ్ఞాపకాలు మరెన్నో మధురస్మృతులు మిగిల్చి వెళ్తున్న 2024 సంవత్సరంకు వీడ్కోలు పలికి 2025 సంవత్సరంకు స్వాగతం పలికి ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలనే సంకల్పంతో పాడి పరిశ్రమ వ్యవసాయ రంగంలో మరింత ముందుకు వెళ్లాలని నూతన సంవత్సర ప్రజలకు వారి పనులు పూర్తి కావాలని ఆయన కోరారు. అలాగే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించామని ఆయన పేర్కొన్నారు. మరొక్కసారి నియోజకవర్గ ప్రజలకు నారాయణపేట జిల్లా ప్రజలకు బిఆర్ఎస్ నాయకులకు, నిరంతరం పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి కార్యకర్తలకు ఈ సంవత్సరం వారు కోరుకుంటున్నట్లు పనులు జరగాలన్నారు.

## ఆస్పత్రుల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

**ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జయలక్ష్మి**

**నారాయణపేట టౌన్, డిసెంబరు 31 ప్రభాతవార్త :** జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులను మెరుగుపరిచి ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జయలక్ష్మి, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కార్యదర్శి ప్రతాప్ అన్నారు. మంగళవారం రోజు ప్రగతిశీల మహిళా సంఘం ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో జిల్లా డిఎంహెచ్ఓ ఆఫీస్ ప్రోగ్రాం ఆఫీసర్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సౌకర్యాలు లేక ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులకూ వెళ్లాల్సి వస్తుందన్నారు. దానితో ప్రైవేట్ ఆస్పత్రి వారు టెస్టుల పేరుతో లక్షలకు లక్షలు ఫీజులు వసూలు చేయడం జరుగుతుంది. దాంతో నిరుపేద సామాన్య ప్రజలు అటు ప్రభుత్వ ఆసుపత్రికి పోలేక ఇటు ప్రైవేట్ ఆస్పత్రికి పోలేక మధ్యలో ప్రాణాలు విడుస్తున్న సంఘటనలు ఎన్నో చూస్తూ ఉన్నాం. జిల్లా వైద్య యంత్రాంగం డిఎంహెచ్ఓ స్పందించి ప్రైవేట్ ఆస్పత్రుల మీద పర్యవేక్షణ చేయాలని టెస్టుల పేరుతో అధిక ఫీజులను వసూలు చేస్తున్న ఆస్పత్రుల మీద చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే కోటకొండ గ్రామంలోని ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు, మంజుల, సత్యమ్మ స్వర్ణ, పివైఎల్ జిల్లా నాయకులు బాలు ఉన్నారు.


వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

## ఉద్యోగి ఉత్తమ సేవలే వారికి గుర్తింపు

**అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ**

**గద్వాల, డిసెంబరు 31 ప్రభాతవార్త :** ఉత్తమ ఉద్యోగం చేసే ప్రతి వ్యక్తి పదవీ విరమణకు చేరు కుంటారని, వారి ఉత్తమ సేవలే వారికి గుర్తింపు తీసుకువస్తాయని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ అన్నారు. మంగళవారం ఐడిఓసి తమ ఛాంబర్ నందు జిల్లా క్రీడా అధికారి బి.ఎస్ ఆనంద్ పదవీ విరమణ సందర్భంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బి.ఎస్. ఆనంద్ గద్వాల జిల్లాలో క్రీడా రంగంలో చేసిన కృషి, క్రీడా కార్యక్రమాలలో అందించిన మార్గదర్శకత అభినందనీయమైనవి అని ప్రశంసించారు. ఆయన వ్యక్తిగతంగా, వృత్తి పరంగా ఉత్సాహ భరితంగా ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొనేవారని అన్నారు. రిటైర్మెంట్ పొందిన తరువాత భవిష్యత్ జీవితం బాగుండాలని, ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగా రావు, ఎ.ఓ వీర భద్రప్ప, అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.


పదవి విరమణ పొందిన జిల్లా స్పోర్ట్స్ అధికారి బీఎస్ ఆనంద్ ని సన్మానిస్తున్న అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ

## మద్యపానం, ధూమపానానికి దూరంగా ఉండి ఆరోగ్యం కాపాడుకోవాలి

అమరచింత డిసెంబరు 31 ప్రభాతవార్త : మద్యం ధూమపానానికి ప్రజలు దూరంగా ఉండి ఆరోగ్యం కాపాడుకోవాలని ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ ప్రణయ్ అన్నారు. మంగళవారం అమరచింత మండల కేంద్రంలోని దేశాయ్ ప్రకాష్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, దేశాయి ప్రకాష్ రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని డాక్టర్ ప్రణయ్ మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ, మున్సిపల్ వైస్ చైర్మన్ జిఎస్ గోపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రణయ్ మాట్లాడుతూ, మద్యం ధూమపానం తాగడం వల్ల గుండె జబ్బుల బారిన పడుతున్నారని ప్రతి ఒక్కరు ఆరోగ్యం కాపాడుకోవడం కోసం చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఆయన కోరారు. అలాగే మనిషికి ఆకస్మికంగా గుండె జబ్బు బారిన పడినప్పుడు సిపిఆర్ ఎలా చేయాలో బొమ్మ ద్వారా వివరించారు. అలాగే గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న బాధితులకు ఈసీజీ వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమున్న రోగులకు ఉచితంగా మందులను బాధితులకు అందజేశారు. ఈ శిబిరానికి 172 మంది హాజరయ్యారు. అలాగే దేశాయి ప్రకాష్ రెడ్డి జన్మదినం సందర్భంగా సౌజన్య రెడ్డి నివాసంలో కేక్ కట్ చేసి డిఎంఆర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు తోపాటు వృద్ధులకు దుప్పట్లు బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాని డాక్టర్ రోహిణి, కార్తీక్ గౌడ్, మేనేజర్, నర్సింగ్ సిబ్బంది ఆత్మకూరు మార్కెట్ మాజీ చైర్మన్ ఎస్ ఏ రాజు, వైస్ చైర్మన్ నాగభూషణం గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ చిన్న వెంకటరెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ సభ్యులు శ్యామ్ కలాం, పాషా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షులు క్యామ భాస్కర్, కే రాజన్న, మాజీ జెడ్పిటిసి రాజేందర్ సింగ్, మాజీ ఎంపిటిసి మహంకాళి, విష్ణు, తిరుమలేష్, తాటికొండ రమేష్, నర్సింలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఉచిత వైద్య శిబిరంలో మాట్లాడుతున్న ప్రముఖ డాక్టర్ ప్రణయ్


కేక్ కట్ చేస్తున్న వివిధ పార్టీల నాయకులు

## మామిడి తోటల రైతులు అప్రమత్తంగా ఉండాలి

**వీపనగండ్ల డిసెంబరు 31 ప్రభాతవార్త :** మామిడి తోటల రైతులు పురుగులు తెగుళ్లపై అప్రమత్తంగా ఉండాలని కృషి విజ్ఞాన కేంద్రం మదనాపురం శాస్త్రవేత్త కె సురేష్ కుమార్ అన్నారు మంగళవారం నాడు వీపనగండ్ల రైతు వేదికలో జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో మామిడి రైతులకు నెలవారీగా చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఉద్యాన శాఖ అధికారులు, కెవికె శాస్త్రవేత్త సురేష్ తో కలిసి మండలంలోని పలు మామిడి తోటలను సందర్శించి రైతులకు పలు సూచనలు సలహాలు చేసారు తదనంతరం రైతు వేదికలో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మీటింగ్ లో మామిడి ఎగుమతిని పెంచే విధంగా, నాణ్యత ప్రమాణాలు పెంచడానికై రైతులు నెలవారిగా తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులైన కొమ్మ కత్తిరింపులు, కొమ్మ కత్తిరింపులు తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎరువుల యాజమాన్యం, చీడపీడల నివారణ, నీటి యాజమాన్యం, పూత, పిందె దశలో చేపట్టవలసిన సస్యరక్షణ చర్యలు, పూత, పిందే రాలకుండా చేపట్టవలసిన చర్యలు, కోతదశలో పాటించవలసిన మెలకువలు, పంటకోత అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తల పై మదనపురం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త సురేశ్, అదేవిధంగా మామిడ రైతులు విస్మరిస్తున్న అంశాలను కూలంకషంగా వివరించి మామిడి పండ్ల దిగుబడి పెరిగే విధంగా, నాణ్యత ప్రమాణాలు పెంచుకొని ఎగుమతి చేసి మంచి ధర పలికి రైతుకు లాభం వచ్చే విధంగా మెలకువల గురించి జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి (ఎఫ్ఎసి) ఎన్. సురేశ్ రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమములో ఉద్యాన అధికారి ఆర్. కృష్ణయ్య, మామిడి రైతు సోదరులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.


రైతుల సమావేశంలో మాట్లాడుతున్న కెవికె శాస్త్రవేత్త సురేష్

## అయ్యప్ప స్వామి కమిటీ హాల్ నిర్మాణానికి విరాళం

**పెబ్బేరు డిసెంబరు 31 ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో కమిటీ హాల్ నిర్మాణం కోసం 50,016 రూపాయలు విరాళం ప్రకటించిన క్రాంతి కన్స్ట్రక్షన్స్, క్రాంతి ఎడిఫెస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతాప్ రెడ్డి తండ్రి సురేష్ రెడ్డి మేనేజింగ్ డైరెక్టర్ వారి అల్లుడు రాజవర్ధన్ రెడ్డి ( గురుస్వామి) శ్రీ శ్రీ శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయ ప్రధాన కార్యదర్శి వడ్డే ఈశ్వర్, అయ్యప్ప స్వాముల సమక్షంలో 50,016 రూపాయల విరాళంను ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా రాజవర్ధన్ రెడ్డి (గురుస్వామి) మాట్లాడుతూ అయ్యప్ప స్వాములకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉన్న కార్పొరేట్ హాస్పిటల్ కు వెళ్లకుండా శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ నుంచి అని ఒక్క ఫోన్ చేస్తే తక్కువ ఖర్చుతో స్కానింగ్ లు, ఉచిత ట్యాబ్లెట్లు, క్యాన్సర్ వంటి రోగాలను కూడా నయం చేయడం వంటివి చేస్తాం అని శ్రద్ధ సబూరి సేవ సమితి పంజాగుట్ట సాయిబాబా స్పెషలిటీ హాస్పిటల్ (అరునోదయ కాలనీ, నార్సింగి రంగారెడ్డి జిల్లా) ను బసవయ్య ప్రారంభించడం జరిగిందని దాతలుగా గురువా రెడ్డి ముందుంటారని ఇంత మంచి కార్యక్రమం శ్రీ షిరిడీ సాయినాథ్ దయవల్ల కళ్యాణ వెంకటేశ్వరుని దయవల్ల అని మరెన్నో మంచి పనులు చేయడంలో శ్రద్ధ సబూరిసేవ సమితి ఎల్లప్పుడు ముందుంటుందని రాజవర్ధన్ రెడ్డి గురుస్వామి తెలియజేశారు.

**నేడే అయ్యప్ప స్వాముల ఇరుముడి:** పెబ్బేరు పట్టణంలో నేడు శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో 50 మంది అయ్యప్ప స్వాములు మండల కాలం దీక్ష పూర్తి చేసి ఇరుముడితో శబరిమల వనయాత్ర చేస్తారని ఉదయం అభిషేకం, హోమం, గణపతి పూజ, ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని అనంతరం ఇరుముడి, అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి వడ్డె ఈశ్వర్, అర్చకులు గోవర్ధన చారి, గురుస్వాములు ప్రదీప్ గౌడ్, మిర్చి వెంకటేష్, వినోద్ అంజి తదితరులు పాల్గొన్నారు.


కంటియాలకు 50 వేలు విరాళం అందజేసిన దాతలు

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి

**ఆత్మకూరు డిసెంబరు 31 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలకు అందజేస్తున్నటువంటి సంక్షేమ పథకాలను ప్రజలకు మరింతగా వివరించాల్సిన అవసరం కార్యకర్తలపై ఎంతైనా ఉందని భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సెల్ కన్వీనర్ సుధీంద్ర వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం రోజు ఆత్మకూరు మండలంలోని పిన్నంచర్ల గ్రామంలో బీజేవైఎం కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత శాసనసభ ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు గుప్పించి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను నిలువునా వంచనకు గురిచేస్తుందని ఆయన తీవ్రస్థాయిలో ఆరోపించారు. మహిళలకు ఉచిత బస్సు పేరిట పథకం అమలు చేస్తున్నప్పటికీ దాదాపు 3000 బస్సులు రద్దుచేసి మహిళలను రేవంత్ ప్రభుత్వం అవమానాలకు గురి చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సాధ్యం కానీ హామీలు గుర్తించి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రజలను మభ్యపెట్టేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నాడని ఆయన తీవ్రస్థాయిలో ఆరోపించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకపోవడం విషయంపై ప్రజలకు వివరంగా వివరిస్తూ కార్యకర్తలు స్థానిక ఎన్నికల్లో సత్తా చాటే ఎందుకు శక్తివంతం లేకుండా కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మనోహర్ గౌడ్, ఆత్మకూరు మండల రూరల్ అధ్యక్షులు అశోక్, భూపాల్ యాదవ్ తదితరులతో పాటుగా పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.


పిన్నంచర్ల గ్రామంలో క్రమశిక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ను సన్మానిస్తున్న బీజేవైఎం నాయకులు

## వర్గీకరణ అధ్యయన కమిషన్‌కు వినతి


**ఎస్సి ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జెయం మిషేక్**

**కొత్తకోట డిసెంబరు 31 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్టంలో అట్టడుగున అణగారిన అసమానతలకు బానిసలైన మాదిగలకు సామాజిక న్యాయం జరిగే విదంగా ఏబీసీడీ వర్గీకరణ తెలంగాణ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలనీ ఎస్సి ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జెయం మిషేక్ అన్నారు. మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టరెట్ కార్యాలయంలో షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణపై వివరనాత్మక అధ్యయనం కోసం విచారణ కమిషన్ తరపున కమిషన్ చైర్మన్ తెలంగాణ హై కోర్టు మాజీ న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ షమిన్ అక్తర్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఏబీసీడీ వర్గీకరణపై అభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్సి ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జెయం మిషేక్ పాల్గొని వర్గీకరణ అమలు చేయాలనీ అధ్యయన కమిషన్ చైర్మన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా వివరిస్తూ ఇటీవల ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ సమక్షంలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఎస్సి వర్గీకరణ అమలు చేస్తామని చెప్పడం జరిగిందని అందులో భాగంగానే 7 మంది ధర్మశానం ముందు సుప్రీం కోర్టు కూడా వర్గీకరణ చేయాలనీ ఆమోదం తెలిపిందని గుర్తు చేశారు. అదేవిదంగా తెలంగాణ రాష్టంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఏబీసీడీ వర్గీకరణను స్వాగతిస్తున్నామని దీనిపై అధ్యయన కమిటీ వేసి వర్గీకరణ అమలు చెసే దిశగా ప్రభుత్వం ఉందని అన్నారు. అయితే ఈ విషయంలో జాప్యం జరగకుండా మాదిగ మాదిగ ఉప కులాల వర్గీకరణ వెంటనే అమలు చేయాలనీ మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు మిషేక్ తెలిపారు. 59 ఉప కులాల వర్గీకరణ అమలు అయితే అణగారిన కులాలకు న్యాయం జరుగుందని విద్యా, వైద్యం, ఉపాధి రంగాలలో న్యాయం జరుగుందని అన్నారు. మీకు నిజంగా అంబేద్కర్ పై అభిమానం ఉంటే అంబేద్కర్ ఆశయాలకు అడ్డుకట్ట వేయకుండా మాదిగ మాదిగల ఉప కులాల వర్గీకరణను అమలు చేసి అంబేద్కర్ ఆశయాలను బతికించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికి ఇంకా నా జాతి చెప్పులు కుట్టుకునే వృత్తుల కానుంచి డప్పులు కొట్టుకునే జీవనంలో మగ్గుతున్నారని మాదిగ మాదిగ ఉప కులాల వర్గీకరణ అమలైతే నా జాతికి సరైన న్యాయం జరుగుతుందని జస్టిస్ కమిషన్ కు వివతి ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రామనంత పురం శివన్న, మెంటేపల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.


వర్గీకరణ అధ్యయన సేకరణలో కమిషన్ కు వినతిపత్రం ఇస్తున్న మిషేక్

## జాతీయస్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థి శ్రీనివాస్

**ధన్వాడ, డిసెంబరు 31: ప్రభాతవార్త :** ధన్వాడ మండలం కొండాపూర్ ఎస్టీ గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న శ్రీనివాస్ అనే విద్యార్థి జాతీయస్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 28 నుంచి 30 వరకు తమిళనాడు రాష్ట్రంలో జరిగిన జాతీయస్థాయి సబ్ జూనియర్ నెట్‌బాల్ పోటీల్లో రాష్ట్రం తరపున పాల్గొని కాంస్య పతకం సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థి శ్రీనివాసును ఆకాడమీ చైర్మన్ ప్రిన్సిపాల్ రాజారాం, పీడీ కోచ్ రాంమోహన్ ప్రిన్సిపాల్ సాంబయ్య శ్రీనివాస్ నాయక్, పీఈటీ అంజనేయులు అభినందించారు.



## అదుపు తప్పి లారీ బోల్తా

**మక్తల్, డిసెంబరు 31 ప్రభాతవార్త:** మక్తల్ మండలంలోని జక్లేర్ శివారులో 167వ జాతీయ రహదారిపై వేగంగా వెళ్తున్న లారీ అదుపు తప్పి బోల్తా పడిన ఘటన మంగళవారం తెల్లవారు జామున జరిగింది.



## అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేకం

**ఆత్మకూరు డిసెంబరు 31 ప్రభాతవార్త :** రాబోయే కొత్త సంవత్సరానికి సంబంధించి బుధవారం రోజు ప్రారంభం కావడంతో అయ్యప్పస్వామి జన్మనక్షత్రమైన రోజు ఆత్మకూరు పట్టణంలోని హరిహరపుత్ర అయ్యప్పస్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నట్లుగా ఆలయకమిటీ నిర్వాహకులు జిన్నారం శ్రీనివాసులు తెలిపారు. ఆత్మకూరు పట్టణంలో నూతనంగా నిర్మించినటువంటి అయ్య ప్ప స్వామి దేవాలయానికి సంబంధించి 2025 సంవత్సరం బుధవారం రోజు ప్రారంభమవుతుంది. నేపథ్యంలో అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రమైన బుధవారం రోజు పెద్ద ఎత్తున అభిషేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై అయ్యప్ప స్వామికి అభిషేకం నిర్వహించాల్సిందిగా ఆయన తెలిపారు.

## సహాయ నిధి చెక్కు అందించిన ఎమ్మెల్యే


చెక్కును అందజేస్తున్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

**ఇటిక్యాల, డిసెంబరు 31 ప్రభాతవార్త :** మండల పరిధిలోని వావిలాల గ్రామానికి చెందిన లక్ష్మిదేవికి మంజూరైన రూ. 21 వేల చెక్కును మంగళవారం అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు స్థానిక బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపిటిసి లతా చంద్ర గౌడ్ సమక్షంలో చెక్కును కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే విజయుడు అందజేశారు. అలాగే మానవపాడు మండల కేంద్రానికి చెందిన మద్దిలేటికి 14 వేల రూపాయల సీఎం సహాయనిధి చెక్కు. వడ్డేపల్లి మండలం రామాపురం గ్రామానికి చెందిన బజారమ్మకు రూ. 14 వేల సీఎం సహాయ నిధి చెక్కులు కూడా అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అందజేశారు.

## గ్యాస్ పైప్ లైన్ మీదుగా బీటీ రోడ్డు ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటం

**బాలానగర్, డిసెంబరు 31 ప్రభాతవార్త :** బాలానగర్ మండల కేంద్రం నుంచి బోడజానం పేట గ్రామపంచాయతీ పరిధిలో గల ప్రైవేటు కంపెనీకి మెగా గ్యాస్ కంపెనీ వారు గ్యాస్ సరఫరా చేస్తున్నారు. ఇంతకుముందు ఉన్న రోడ్డు వెడల్పు తక్కువగా ఉన్నందున రోడ్డు పక్కగా భూమిలో ఈ పైప్‌లైన్ వేశారు. ఇప్పుడు ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి చొరవతో డబుల్ రోడ్డు మంజూరు అయినందున ఇప్పుడు ఉన్న గ్యాస్ పైప్ లైన్ మీదగా రోడ్డు వేస్తున్నారు. ఇలా పైప్ లైన్ మీదుగా రోడ్డు వేయడం భవిష్యత్తులో ప్రమాదకరమని పలువురు ప్రయాణికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఆర్అండ్‌బి అధికారిణి సంధ్యను వివరణ కొరకు పలుమార్లు చరవాణిలో సంప్రదించగా స్పందించలేదు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రోడ్డు పక్కగా ఈ పైప్‌లైన్ వేయాలని ప్రజలు కోరుతున్నారు.

## అయ్యప్ప స్వామి పల్లకి సేవ


అయ్యప్ప స్వాముల శోభయాత్ర

**గద్వాల, డిసెంబరు 31 ప్రభాతవార్త :** గద్వాల అయ్యప్ప స్వామి దేవాలయంలో పల్లకి సేవ ఘనంగా జరిగింది. గద్వాల పురవీధుల్లో అయ్యప్ప స్వామి శోభాయాత్ర లో గద్వాల అయ్యప్ప స్వాములు ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోఅధ్యక్షుడు పచ్చిపులు చంద్రశేఖరయ్య, ప్రధాన కార్యదర్శి ఎం. బాలస్వామి, కోశాధికారి, కౌన్సిలర్ నరహరి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు, బి రాములు, జాయింట్ సెక్రటరీ నాగిరెడ్డి, శామప్ప, బొట్టు సుధాకర్, కార్యదర్శి రవి, మణికంఠ సప్లయర్స్ సురేష్ కుమార్ తదితర అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టై,బెల్ట్,షూస్ పంపిణీ



**కల్వకుర్తి, డిసెంబరు 31 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని హరిజన వాడ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కల్వకుర్తి వాసవి క్లబ్ అధ్యక్షులు చిదిరే శ్రీనివాసులు ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు టై, బెల్టులు, షూస్, స్నాక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులకు ప్రైవేటు పాఠశాల విద్యార్థుల మాదిరిగా ఉండాలనే ఉద్దేశంతో ఉచితంగా విద్యార్థులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ ప్రధాన కార్యదర్శి కల్వ ఆంజనేయులు, ఉపాధ్యక్షులు గుబ్బపరమేశ్వర్, నల్లరాంగోపాల్ రెడ్డి, కనుక సత్యనారాయణ, సాయిలు, ప్రధానోపాధ్యాయులు జంగయ్య, ఉపాధ్యాయురాలు లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**కల్వకుర్తి, డిసెంబరు 31 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణానికి చెందిన ఇద్దరు యువకులు సోమవారం రాత్రి కల్వకుర్తి-జడ్చర్ల ప్రధాన రహదారిపై ఊర్కొండ మండలంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మంగళవారం మృతి చెందిన యువకుల నివాసం వద్ద మృతదేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఇరువురి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. చిన్న వయస్సులో యువకులు తల్లిదండ్రులకు ఆసరాగా ఉండాల్సిన సమయంలో అకాల మృత్యువు ఒడిలోకి జారుకోవడం బాధాకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ సభ్యులు ఠాకూర్ బాలాజీ సింగ్, నాయకులు బృంగి ఆనంద్ కుమార్, విజయ్‌కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మిరియాల శ్రీనివాస్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, కౌన్సిలర్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు వివిధ మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపాలిటలో పలు వార్డుల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల పరిశీలన

### పనులు నాణ్యతగా సకాలంలో పూర్తి చేయాలి

**కల్వకుర్తి, డిసెంబరు 31 ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటిలోని 14,16వ వార్డుల్లో టియుఎఫ్ఐడిసి నిధుల ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులను మంగళవారం మున్సిపల్ ఛైర్మన్ ఎడ్మ సత్యం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులలో నాణ్యత లోపించకుండా నాణ్యతగా చేపట్టి సకాలంలో పూర్తి చేయాలన్నారు. అదే విధంగా అధికారులు, వార్డు సభ్యులు ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మహమ్మద్ షేక్, వైస్ ఛైర్మన్ మహమ్మద్ షాహెద్, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, కౌన్సిలర్లు బాలునాయక్, మంజుల, రాచోటి శ్రీశైలం, ఎజాస్, ఎఈ షబ్బీర్ అహ్మద్, నాయకులు బావండ్ల మధు, శ్రీకాంత్ రెడ్డి, దామోదర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మనోహర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తాహిర్, అలీ, శివ, కిశోర్, శ్రీను, నూనె శ్రీను, రామకృష్ణ, వెంకటయ్య, చిన్న, తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల డిఎస్పీ సత్యనారాయణ హైదరాబాద్‌కు బదిలీ

### గద్వాల డిఎస్పీ గా మొగులయ్య

**గద్వాల, డిసెంబరు 31 ప్రభాతవార్త :** గద్వాల డిఎస్పీగా విధులు నిర్వహిస్తున్న సత్యనారాయణను హైదరాబాద్‌కు బదిలీ చేస్తూ రాష్ట్ర డీజీపీ జితేందర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాదులో ఏసీపి గా పనిచేస్తున్న మొగులయ్యను గద్వాల నూతన డిఎస్పీగా నియమిస్తూ డీజీపీ జితేందర్ ఉత్తర్వులు జారీ చేశారు. రెండు, మూడు రోజుల్లో గద్వాల డిఎస్పి సత్యనారాయణ రిలీవ్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. సత్యనారాయణ రిలీవ్ కాగానే నూతన డిఎస్పీగా మొగులయ్య పదవి బాధ్యతలు చేపట్టనున్నారు. సత్య నారాయణ గద్వాల డిఎస్పీగా 10 నెలలపాటు విధులు నిర్వహించారు.

## నూతన సంవత్సర వేడుకల్లో అలంపూర్ ఎమ్మెల్యే

**ఇటిక్యాల, డిసెంబరు 31 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ధర్మవరం గ్రామంలో మంగళవారం రాత్రి ముందస్తు నూతన సంవత్సరం వేడుక కార్యక్రమం గ్రామంలోని చర్చిలో గ్రామానికి చెందిన కొట్టం శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ముందస్తు నూతన సంవత్సర వేడుక ఏర్పాటుచేసి 100 కేకులను పంపిణీ చేయడం జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు పాల్గొన్నారు. గ్రామస్తులతో కలిసి నూతన సంవత్సర వేడుక జరుపుకోగా అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం ఎమ్మెల్యేకు కేక్ తినిపించారు. ఈ సందర్భంగా అల్లంపూర్ నియోజకవర్గ ప్రజలందరికీ ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చర్చి పాస్టర్ సుదర్శన్, సంఘం పెద్దలు జయన్న, భీమేషు, హుస్సేను, చిన్నోడు మహేష్, హుస్సేన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పుల్లూరు రఘురెడ్డి, క్రాంతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**ఊర్కొండ, డిసెంబరు 31 ప్రభాతవార్త:** జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మండల కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఊర్కొండపేట గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో జన్మదినం సందర్భంగా కేకును కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించుకొని ఒకరికొకరు తినిపించుకొని ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి నివేదిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం చైర్మన్ మహ బూబ్‌నగర్ పట్టణంలో 11వ వార్డ్ పాత పాలమూరు ఎస్.సి.కాలనీ సందర్శించి అక్కడి వీధుల వెంట కాలిన డకన పర్యటించి ఎస్.సి కాలనీ వాసులతో మాట్లాడి వారి స్థితిగతులు, ఇతర విషయాలు తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా ఎస్.సి.కులాల సంఘాలు నుండి అంద చేసిన వినతులు స్వీకరించారు. కాగా ఎస్‌సి వర్గీకరణపై బహిరంగ విచారణ నిమిత్తం జిల్లాకు వచ్చిన ఎస్‌సి ఏకసభ్య కమిషన్ చైర్మన్‌కు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద రెవెన్యూ అద నపు కలెక్టర్ మోహన్ రావు, సాంఘిక సంక్షేమశాఖ డి.డి.సుదర్శన్‌లు స్వాగతం పలికారు. వీరి వెంట రాష్ట్ర ఎస్ సి కార్పొరేషన్ అదనపు డైరెక్టర్ శ్రీధర్, రాష్ట్ర కార్యాలయం సూపరింటెండెంట్ సజ్జన్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## వెలిగిన ఐమాక్స్ విద్యుత్ దీపాలు

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి భవిష్యత్తులో ఉన్నత పదవుల్లో ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శంకర్‌నాయక్, హరిసింగ్, పురుషోత్తంరెడ్డి, సాటి రాజు, భాస్కర్ గౌడ్, సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మీ సేవలు స్ఫూర్తిదాయకం

(మొదటి పేజీ తరువాయి)

భద్రతకోసం పనిచేసిన మీకు జిల్లాపోలీస్ విభాగం తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తు జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. సమాజం కోసం మీరు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని ఎస్పీ చెప్పారు. కార్యక్రమంలో అదనపుఎస్పీ రాములు, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్‌కుమార్, డిసిఆర్‌బి డీఎస్పీ రమణారెడ్డి, వర్టికల్ డిఎస్పీ సుదర్శన్, ఎఓ రుక్మిణిబాయి, 1టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, ఆర్ఐలు కృష్ణయ్య, నగేష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సరి కొత్త స్వాగతం

(మొదటి పేజీ తరువాయి)

నీ ఆశయ సాధనలో భాగం కావాలని అనుకున్నది సాధించేవరకు విశ్రమించొద్దని లక్ష్యసాధన దిశగా ప్రతి ఒక్కరం ముందుకు సాగుదామని కంకణ బద్ధులై ప్రతిజ్ఞ చేద్దాం.

**అర్ధరాత్రి దాకా హంగామా...** ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నూతన సంవత్సరానికి గ్రాండ్ వెల్కమ్ చెప్పారు. కొత్త సంవత్సర వేడుకలకు ఘన స్వాగతం పలికారు. పటాకులు కాల్చి కేకులు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ముఖ్యంగా యువత రోడ్లపైకి వచ్చి చౌరస్తాల వద్ద హంగామా చేస్తూ డీజే నృత్యాలకు డాన్సులు చేస్తూ హ్యాపీ న్యూ ఇయర్ అంటూ స్వాగతం పలికారు. మద్యం దుకాణాల వద్ద యువత బారులు తీరి మరి కొనుగోల్లు జరిపారు. అర్ధరాత్రి 12 తర్వాత పోలీసులు సైతం రోడ్లపైకి వచ్చి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు. నచ్చనిది వదిలేయండి..

నూతన సంవత్సరం రోజు మీకు నచ్చని మీ అలవాటును వదిలి పెట్టడానికి ప్రతిజ్ఞ చేయండి. కొత్త ఏడాదిలో ఎన్నో రోజులుగా మీరు సాధించాలని అనుకుంటున్న మీ చిరకాల స్వప్నాన్ని నిజం చేసుకోడానికి దృఢ సంకల్పం చేసుకోండి. బంధు మిత్రులతో ఆనందంగా గడపండి. మంచి విషయాలు షేర్ చేసుకోండి. పెద్దల ఆశీర్వాదాలు ఎంతో ముఖ్యం. అంత మంచే అన్న విశ్వాసం మీ మనసుకే తెలుస్తుంది. పాజిటివ్ ఆలోచనలతో ముందుకు సాగుతాం అనుకున్నవి సాధించి జీవితంలో స్థిరపడేలా నిర్ణయం తీసుకుందాం. మరొక్కసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు.

# అక్రమ కేసులు చేస్తున్న అధికారిపై చర్యలు తీసుకోవాలి

### కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి శక్షావలి ఆచారి

**అయిజ డిసెంబరు 31 ప్రభాతవార్త :** అక్రమ వ్యాపారులకు వత్తాసు పలుకుతూ అవినీతి కి కొమ్ముకాస్తూ అడిగిన వారిపై అక్రమ కేసులు చేస్తున్న స్థానిక ఎస్సై విజయ భాస్కర్ పై పూర్తిస్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి శక్షావలి ఆచారి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని తూముకుంట గ్రామానికి చెందిన గజేంద్ర గౌడ్ అలియాస్ రిలాక్స్ బాయ్ పలు రాష్ట్రాల్లో రియల్ ఎస్టేట్, ఆన్ లైన్ ట్రేడింగ్, బిట్ కాయిన్ బిజినెస్ లు చేస్తూ తెలంగాణ, కర్ణాటక, ఏపీ రాష్ట్రాల్లో రియల్ ఎస్టేట్ బిజినెస్ కొరకు భూములు కొనుగోలు చేసి, బిట్ కాయిన్, ఆన్ లైన్ ట్రేడింగ్ తో పెద్ద ఎత్తున డబ్బులు దండుకొని గుజరాత్ రాష్ట్రానికి పరారై భూములు అమ్మినవారికి డబ్బులు చెల్లించకుండా లగ్జరీ లైఫ్ అనుభవిస్తున్నాడని తెలిపారు. భూములు అమ్మిన వారు డబ్బులు చెల్లించాలని ఒత్తిడి చేయడంతో బ్యాంకాక్ కు మకాం మార్చాడని చెప్పారు. రియల్ ఎస్టేట్ వ్యాపారానికి సంబంధించి తన తమ్ముడు వెంకటరమణ ఏడాది క్రితం 11 ఎకరాల 25 గుంటల భూమిని గజేంద్ర గౌడ్ కు విక్రయించగా రూ.1 కోటి 50 లక్షలు చెల్లించి, మిగతా కోటి 83 లక్షలు వాయిదాల పద్ధతిని చెల్లిస్తానని పెద్ద సమీక్షంలో బాండు రాయించాడని తెలిపారు. నెలలు గడచినా డబ్బులు చెల్లించకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామని తెలిపారు. ఫిర్యాదు ఆధారంగా ఎస్సై విజయ భాస్కర్ గజేంద్ర గౌడ్ ను అరెస్ట్ చేయాల్సింది పోయి అతడితో దోస్తీ కట్టి రక్షణ ఇచ్చాడని తెలిపారు. గజేంద్ర గౌడ్ కు భూములు విక్రయించిన వారు డబ్బు చెల్లించాలని ఒత్తిడి చేయడంతో ఎస్సై అతడికి సహకరిస్తూ ఒత్తిడి చేసే వారి కాల్ డాటా ను తీసి వారు ఎక్కడ ఉన్నారు ఏం చేస్తున్నారు అన్న విషయాలు తెలియపరచాడని కాల్ డాటా ఆధారాలు చూపించారు. ఎస్సై గజేంద్ర గౌడ్ పై చర్యలు తీసుకోకపోవడంతో తాను ఆచూకీ కొరకు గాలిస్తే మొదటగా గుజరాత్ లో ఉన్నాడని, అటు తర్వాత బ్యాంకాక్ లో ఉన్నట్లు తెలిసిందన్నారు. అక్కడికి వెళ్లి అతడిని పట్టుకొని ఇండియాకు తీసుకువచ్చి అయిజ పోలీసులకు అప్పగించానని తెలిపారు. ఈ విషయంలో తన తో పాటు, ఫిరోజ్, పాండురంగ, సుందరరాజు అనే తన మిత్రులపై ఎస్సై విజయ భాస్కర్ కేసు చేశాడని తెలిపారు. ప్రజలను రకరకాలుగా మోసం చేసి విదేశాలకు పారిపోయిన గజేంద్ర గౌడ్ ను ఇండియాకు తీసుకొచ్చి పోలీసులకు అప్పగించిన తనపై కేసు నమోదుచేయడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజలకు డబ్బులు ఇవ్వని వ్యక్తిని విదేశాల నుండి తీసుకు వచ్చిన తనపై కేసు చేయడం సరైంది కాదన్నారు. ఈ విషయమై జిల్లా ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి ఎస్సై విజయ భాస్కర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బాధితుల పక్షాన న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ విషయమై మంగళవారం గద్వాల ఎస్పీ శ్రీనివాసరావు కు ఫిర్యాదు చేసినట్లు శక్షావలి ఆచారి తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పాండురంగ, ఫిరోజ్, వెంకటరమణ, కృష్ణారెడ్డి పాల్గొన్నారు. అయితే మీడియా సమావేశం జరుగుతుండగా గజేంద్ర గౌడ్ కుటుంబ సభ్యులు మీ డబ్బులు చెల్లిస్తాము మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించవద్దని అడ్డుకునే ప్రయత్నం చేశారు. స్థానిక కాంగ్రెస్ నేతలు వారిని అక్కడ నుండి పంపివేశారు. ఈ విషయమై ఎస్సై విజయభాస్కర్ ను వివరణ కోరగా వెంకటరమణ ఫిర్యాదు మేరకు గజేంద్ర గౌడ్ పై కేసు నమోదు చేశామని, అలాగే గజేంద్ర గౌడ్ ఫిర్యాదు మేరకు శక్షావలి ఆచారి, పాండురంగ, ఫిరోజ్, సుందర్ రాజు పై కేసు నమోదు చేశామన్నారు. శక్షావలి ఆరోపణలు అవాస్తమన్నారు.



కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి శక్షావలి ఆచారి

## కార్మికుల పిల్లలకి ప్రతిభ ఆధారంగా ఉపకార వేతనాలు

### కార్మిక శాఖ సహాయ కమషనర్ మహేష్ కుమార్



**గద్వాల డిసెంబరు 31 ప్రభాతవార్త :** 2023-24 విద్యా సంవత్సరంలో ఉత్తీర్ణులైన కార్మికుల పిల్లలకి ప్రతిభ ఆధారంగా ఉపకార వేతనాలు అందించేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తోందని సహాయ కార్మిక కమిషనర్ మహేష్ కుమార్ అన్నారు. తెలంగాణ కార్మిక సంక్షేమ మండలి, కార్మిక సంక్షేమ పథకాల్లో భాగంగా, దుకాణాలు, వాణిజ్య సంస్థలు, కర్మాగారాలు, మోటారు రవాణా సంస్థలు, సహకార సంస్థలు, ధార్మిక/ఇతర ట్రస్టులలో పనిచేస్తున్న కార్మికుల పిల్లలకు 2023-24 విద్యాసంవత్సరంలో ఉత్తీర్ణులైన వారికి ప్రతిభ ఆధారంగా ఉపకార వేతనాలు అందిస్తుందని తెలిపారు. దరఖాస్తు ఫారములు సంబంధిత సహాయ కార్మిక కమిషనర్ కార్యాలయాలలో అందుబాటులో ఉంటాయాని తెలిపారు. దరఖాస్తులు 15-02-2025 నాటికి సమర్పించాలన్నారు. గడువు తర్వాత లేదా అసంపూర్ణమైన దరఖాస్తులు తిరస్కరించబడతాయనీ అన్నారు. ఈ పథకం ద్వారా 10వ తరగతి, ఐ.టి.ఐ వారికి 1000, పాలిటెక్నిక్ 1500, ఇంజనీరింగ్, లా, వైద్య, నర్సింగ్, అగ్రికల్చర్, వెటర్నరీ, హార్టికల్చర్, బి.సి.ఎ, ఎం.సి.ఎ, బి ఫార్మసి, ఎం.ఫార్మసీ, బిబియే, ఎంబియే, డిప్లమా ఇన్ మెడికల్ లాబొరేటరీ టెక్నీషియన్, పి.జి డిప్లమా ఇన్ మెడికల్ లాబొరేటరీ టెక్నీషియన్ వంటి కోర్సులలో ఉత్తీర్ణులైన వారికి 2000 వరకు ఉపకార వేతనాలు అందించబడతాయని తెలిపారు. ఎంపిక ప్రక్రియ అభ్యర్థుల ఉత్తీర్ణత ఆధారంగా ఉంటుందని, ఎంపికైన అభ్యర్థులకు, వారి బ్యాంకు ఖాతాల్లో మేడే నాటికి ఉపకార వేతనాలు జమ చేయబడతాయని అన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి జన్మదిన వేడుకలు

**రాజాపూర్, డిసెంబరు31 ప్రభాతవార్త:** జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి జన్మదిన వేడుకలు పురస్కరించుకుని మండల పరిధిలోని రంగారెడ్డిగూడ గ్రామంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. రాజాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రాజాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే అభిమానులు రక్తదానం చేశారు. రాజాపూర్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే మాతృమూర్తి శశికళ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే అభిమానులతో కలిసి కోలాటాలు, డప్పు దరువులతో, కేక్ కట్ చేసి ఒకరికొకరికి తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్, ఏఎంసిడైరెక్టర్ వనపర్తి రమణ, మాజీ ఎంపిటిసి భర్త శ్రీనునాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పోలేపల్లి యాదయ్య, గోనెల రమేష్, విక్రమ్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, నసీర్ బేగ్, కావలి శివకుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు, సోషల్ మీడియా కో ఆర్డినేటర్స్, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న పార్టీ నాయకులు

## పద్మశాలి సంగం రాష్ట్ర ఉపాధ్యాయక్షులుగా ఎంపికైన పులిపాటి వెంకటేష్

**గద్వాల, డిసెంబరు 31 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గద్వాల కు చెందిన మాజీ కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్‌కు దక్కింది. గద్వాల వాసులకు చోటు లభించినట్లు గద్వాల జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు పులిపాటి వెంకటేష్ తెలిపారు. మంగళవారం హైదరాబాద్ లోని పద్మశాలి భవన్ లో జరిగిన తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం వార్షిక సమావేశంలో గద్వాల వాసులకు పులిపాటి వెంకటేష్ కు రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా నియామక పత్రం ను రాష్ట్ర అధ్యక్షుడు కామర్తపు మురళి అందజేశారు. అలాగే కాడిగి రాము, ఏర్వ రఘుకు ఆర్గనైజింగ్ సెక్రటరీ, దామ భీమరాయుడు, దామ విరన్న, తిరుమల చంద్రశేఖర్, మహంకాళి శీను, పల్లె శ్రీనివాసులుకు జాయింట్ సెక్రటరీలుగా, కార్యవర్గ సభ్యులుగా వేల్పుల నర్సింలు, ఎర్రబాటి లక్ష్మన్న, పులిపాటి నాగప్ప, నీలి నాగరాజు, కస్తూరి సర్వేసు లకు నియామక పత్రాలు అందజేసినట్లు పులిపాటి వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో 17వ అఖిలభారత పద్మశాలి మహాసభ, 8వ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహాసభలను విజయవంతం చేయాలని దానికి కావలసిన ఏర్పాట్లు, వసతులు అన్నికార్యక్రమాలు సవ్యంగా జరిగేటట్లు ఏర్పాట్లు పూర్తి చేయాలని అధ్యక్షుడు కామర్తపు మురళి తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళలు, పద్మశాలి కులభాందవులు పాల్గొని, సభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో 33 జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, వ్యాపారవేత్తలు, విద్యావంతులు, మహిళలు పాల్గొన్నారు.




నియామక పత్రం అందుకున్న పులిపాటి వెంకటేష్

## మహబూబ్‌నగర్‌లో రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

**మహబూబ్‌నగర్, డిసెంబరు 31 ప్రభాతవార్త:** ఈ నెల 7, 8, 9 తేదీలలో రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ఈ ఏడాది మహబూబ్‌గర్ జిల్లాలో జరగనుంది. దానికోసం జడ్చర్లలోని ఎస్వీకేయం పాఠశాలను ఎంపిక చేశారు. ఈ మేరకు మంగళవారం ఎస్‌సిఈఆర్‌టి సంచాలకులు రమేష్ హైదరాబాద్ ఆర్జెడి విజయలక్ష్మి జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ ఇతర అధికారులు పరిశీలించారు. విద్యార్థులు వారి యొక్క ప్రదర్శనలను ప్రదర్శించడానికి భోజన వసతి టాయిలెట్స్ రాత్రి బస చేయుటకు అన్ని ఏర్పాట్లను గమనించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి ఈఆర్‌టి ప్రొఫెసర్ సురేష్ బాబు సమగ్ర శిక్ష సియంవో బాలు యాదవ్ బైకాని జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్ జిహెచ్‌ఎం రవీందర్ గౌడ్ పాఠశాల ప్రిన్సిపల్ ఎబ్నేజర్ అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి: జడ్పీ సీఈఓ



**ధన్వాడ, డిసెంబరు31 ప్రభాతవార్త:** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జడ్పీ సీఈఓ. భాగ్యలక్ష్మి అన్నారు. ధన్వాడ మండలం మందిపల్లి ప్రాథమిక పాఠశాలను సీఈఓ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎంపీడీఓ సాయిప్రకాష్ కలిసి మధ్యాహ్న భోజనం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మంచి భోజనాన్ని అందించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అదేవిధంగా సీఈఓ ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించారు. అర్హులైన వారందరికి ఇండ్లు వస్తాయని సర్వేను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీచేసి సరుకుల నాణ్యతను పరిశీలించారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, డిసెంబరు 31 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని తిలక్‌నగర్‌లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైనా సీసీ రోడ్డు నిర్మాణ పనులను మాజీ సర్పంచులు బృంగి ఆనంద్‌కుమార్, పసుల సుదర్శన్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి చంద్రకాంత్ రెడ్డిలు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీసీ రోడ్డు పనులు నాణ్యతగా చేపట్టాలని, సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ బాలు నాయక్, నాయకులు లింగారెడ్డి, డాక్టర్ రమ్య, జమ్ముల శ్రీకాంత్, సంతుయాదవ్, వడ్డెర శివ, ఇతరులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

### మహిళా ఉపాధ్యాయురాలు జమున డిమాండ్

**గద్వాల, డిసెంబరు 31 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కేంద్రం స్మృతి వనం వద్ద తమ డిమాండ్ల సాధనకై సమగ్ర శిక్ష ఉద్యోగులు భైఠాయించి చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం 22 రోజులకు చేరింది. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయురాలు జమున మాట్లాడుతూ సమగ్ర ఉద్యోగులను జిల్లా విద్యాశాఖలో విలీనం చేయడంతో పాటు పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన కుటుంబాలకు రూ.15 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. మహిళా చైతన్య సంగం రాష్ట్ర అధ్యక్షురాలు జ్యోతి శిభిరం వద్దకు వచ్చి దీక్షలో ఉన్న ఉద్యోగుల కు మద్దత్తు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోపాల్, హుసేనప్ప, రామాంజనేయులు, విజయ్, సమీ, అల్తాఫ్, బహద్దూర్, ప్రణిత, శ్రీదేవి, స్రవంతి ఉన్నారు.

## 8మందికి పోలీసు పథకాలు

### నలుగురికి ఉత్తమ సేవా పథకం.. మరో నలుగురికి సేవా పథకం అవార్డు పొందిన అధికారులను అభినందించిన ఎస్పీ జానకి

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 31 ప్రభాతవార్త:** నూతన సంవత్సర సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పోలీసు పథకాలను ప్రకటించింది . ఇందులో మహబూబ్ నగర్ జిల్లా నుండి నలు గురికి ఉత్తమ సేవా పథకం నలుగురికి సేవా పథకం వరిం చింది. ఉత్తమ సేవా పథకాలు పొందిన వారు 1. ఎండి గ యాసుద్దీన్, ఆర్ఎస్ఐ డి.ఏ.ఆర్, ఎంబిఎన్ఆర్ 2. డి లక్ష్మా రెడ్డి, ఏఎస్ఐ రాజాపూర్ పిఎస్ 3. అతీకుర్ రహమాన్, ఏఎస్ఐ, బాలనగర్ పిఎస్ అటాచ్డ్ టు డిఐజి ఆఫీస్ 4. కె వనజా రెడ్డి, డబ్ల్యూ ఏఎస్ఐ, ఉమెన్ పి.ఎస్ సేవా పథకాలు పొందినవారు 1. ఎస్ సురేష్ కుమార్, అడిషనల్ ఎస్పీ డి.ఏ.ఆర్. ఎంబిఎన్ఆర్ 2. వై. దామోదర్ ఏఆర్ఎస్ఐ డి.ఏ.ఆర్ ఎంబిఎన్ఆర్ 3. కే విజయ్ కుమార్ హెచ్ సి 1642 డిస్టిక్ స్పెషల్ బ్రాంచ్ 4. బి శ్రీనివాస్ గౌడ్ హెచ్.సి1643 డి.సి.ఆర్.బి మహబూబ్‌నగర్. పథకాలు పొందిన వారందరికీ జిల్లా ఎస్పీ డి జానకి అభినందనలు తెలిపారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెల్పిన ఎమ్మెల్యే

**భూత్పూర్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** దేవరకద్ర నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్య కర్తలకు దేవరకద్ర ఎమ్మెల్యే జి.మ ధుసూధన్ రెడ్డి(జీఎంఆర్) 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు మంగళవారం శుభాకాంక్షలు తెలిపారు. పాత సం వత్సరం 2024 జ్ఞాపకాలు, తీపి గుర్తుల్ని మననం చేసుకుం టూ నూతన సంవత్సరం 2025కు స్వాగతం పలుకుతూ, కొత్త సంవత్సరంలో కొంగ్రొత్త ఆలోచనలతో నూతనోత్తేజంతో ముందుకు వెళ్లాలని ఎమ్మెల్యే జీఎంఆర్ నియోజకవర్గ ప్రజలకు సూచించారు. 2024లో ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మి పట్టం కట్టా రని, తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం సీఎం రేవంత్‌రెడ్డి ఆహ ర్నిశలు శ్రమిస్తూ ఆరు గ్యారంటీలను అంచెలంచెలుగా అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. పేదలు, రైతుల సంక్షేమం కోసమే తమ ప్రభుత్వం పనిచేస్తున్నదని అన్నారు. 2025నూతన సంవ త్సరంలో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే జీఎంఆర్ ఆకాంక్షించారు.

## ముంపు బాధితులతో అధికారుల ప్రత్యేక సమావేశం

**మక్తల్, డిసెంబరు 31 ప్రభాతవార్త:** మక్తల్ మండలంలోని అనుగొండలో మంగళవారం జూరాల ప్రాజెక్టు ముంపు బాధితు లతో అధికారులు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సంద ర్భంగా ఆర్డీవో రామచంద్ర నాయక్ మాట్లాడుతూ.. ముంపు బాధితులకు అన్ని వసతులతో కూడిన పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం త్వరలోనే చర్యలు చేపడుతుంద న్నారు. దాదాపు 80 ఎకరాల విస్తీర్ణంలో పునరావాస కేంద్రం ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఈసందర్భం గా నమూనా లేఔట్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశిల్దార్ రవీందర్‌రెడ్డి, ఆర్ఐ రాము, ఇరిగేషన్ ఈఈ ఉదయ్ శంకర్, డిఈ సతీష్‌కుమార్, ఏఈలు వెంకటేష్‌నాయుడు, శశాంక్, మాజీ ఎంపీపీ గడ్డంపల్లి హన్మంతు, మాజీ సర్పంచ్ గడ్డం రమేష్, మాజీ ఎంపీటీసీ పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వెట్టిచాకిరి అనే సంకెళ్ల నుండి విముక్తిని కల్పించండి

**నారాయణపేట టౌన్, డిసెంబరు 31 ప్రభాతవార్త :** సమక శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరుతూ నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్కు వద్ద చేపట్టిన దీక్ష మంగళవారంతో 20 వ రోజుకు చేరుకుంది. ఉద్యోగులు అందరూ చేతులు తాళ్లతో కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జాక్ అధ్యక్షులు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులతో నిన్న మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కలు, చిన్నరెడ్డి, కోదండరాంలతో జరిగిన చర్చలు విఫలమయ్యాయని సమ్మె కొనసాగుతోందని అన్నారు. మాకు వెట్టిచాకిరి నుండి ప్రభుత్వ పెద్దలు విముక్తి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక

**భూత్పూర్, డిసెంబరు 31, ప్రభాతవార్త :** భూత్పూర్ మున్సిపాలిటి పరిధిలోని రెండోవార్డు శేరుపల్లి(బి)లో మంగళవారం ఇంది రమ్మ ఇళ్ల లిబ్ధిదారుల ఎంపిక నిర్వహించారు. తెలంగాణ ప్రభు త్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల పథకాలలో భాగంగా ఇళ్లులే ని నిరుపేద పేదలకు ఇళ్లు మంజూరులో భాగంగా లబ్ధిదారుల ఎంపికను చేపట్టింది. ఇందులో భాగంగా వార్డు ఆఫీసర్ కేశవులు ఇందిరమ్మ ఇళ్ల కోసం అభ్యర్థనలు పెట్టుకున్న వారి ఇంటింటికి వెళ్లి ఫోటో క్యాప్చర్‌తో పాటు వారి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షులు పాలమూరు వెంకటేష్, కార్యదర్శి రెడ్డికుంట వెంకటేష్, కత్తెర విజయ్‌కుమార్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.